


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కర్నూలు నంద్యాల

మంగళవారం| 28 అక్టోబరు 2025

పేజీలు 8


## అన్నదాత 'వర్రీ'

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** ఇంకో 20 రోజులు దాన్యం పంట చేతికి అందుతుందని ఆనందపడుతున్న సమయంలో కురుస్తున్న వాన, గాలులకు వరి పంట నేలకొరిగింది.. కాపుకొచ్చిన వరి గింజలు నేలపాలు కళ్లముందే నేలపాలు అవుతుంటే అన్న వర్రీ అవుతున్నారు. మరో ఐదు రోజులు మొంతా తుఫాన్ ఉందని వాతావరణ శాఖ అధికారులు రైతులకు మూలిగే నక్కపై తాటికాయ పడేట్టు ఆందోళన కరమైన చేదుకబురు చల్లగా చెప్పారు. పంట పొలాల్లోనే వర్షార్పణం అవుతుందని మనోవేదనతో కర్షక లోకం ఉంది..

మిగతా 2లో

- మొంథా తుఫాన్ పై మరింత ఆందోళన
- చేతికొస్తున్న తడిచిన ముద్ద
- దిక్కుతోచని స్థితిలో టమోటా, ఉల్లి రైతులు




నేలకొరిగిన వరిపంట

## బైక్ ప్రమాదం.. బాధ్యతారాహిత్యం..

- ఘటనాస్థలిని పట్టించుకోకుండా వెళ్లిపోయిన డ్రైవర్లు
- పోలీసు స్టేషన్‌కు కూడా సమాచారంఇవ్వకపోవడం దారుణం..
- అమాయకుల ప్రాణాలు పోయాక దాడులు చేస్తున్న అధికారులు

**సూర్య ప్రతినిధి, కర్నూలు :** జాతీయ రహదారి నంబరు 44పై చోటు చేసుకున్న అత్యంత విషాదకర ఘటనలో 19 మంది ప్రాణాలు కోల్పోవడానికి సామాన్యుల నుంచి ప్రజాప్రతినిధుల వరకు అందరి బాధ్యతారాహిత్యం అమామక ప్రజల ప్రాణాలను బలిగొంది. ఉరుకులు, పరుగులు పెడితే తప్ప జీవితాన్ని నెట్టుకురాలేని నేటి పరిస్థితుల్లో ప్రజలు కాస్త విశ్రాంతి కోరుకోవడం కోసమే స్లీపర్‌బస్సులను ఎంచుకుంటున్నారు. ప్రయాణ ఖర్చు భారం కాస్త ఎక్కువే అయినా రాత్రి స్లీపర్ బస్సులో ప్రయాణించి గమ్య స్థానం చేరుకుంటే ఆ తరువాత ఉదయం ఏ పని మీద వెళ్లినా ప్రయాణ బడలిక లేకుండా సాగుతుందన్న ఆశతోనే స్లీపర్ బస్సుల్లో ప్రయాణానికి ఆసక్తి చూపుతున్నారు. ఈ నేపథ్యంలో ఇతర సమస్యలు ఎలా ఉన్నా రాత్రి వేళల్లో కొద్దిసేపు నిద్రించినా మరునాడు ఎలాంటి ఆటంకం ఉండదని సగటు మనిషి కోరుకుంటున్నాడు. ఇదే కొందరికి లాభాల మూటగా మారుతోంది. ఎన్ని రకాల ప్రమాదాలు చోటు చేసుకున్నా ఆ నాలుగు రోజుల హడావుడి మినహా ఆ తర్వాత ఎలాంటి బాధ్యత లేకుండా ప్రవర్తిస్తున్న కారణంగానే ప్రమాదాల పరంపర కొనసాగుతోంది.

మిగతా 2లో



## ఎట్టకేలకు ఆ ఇద్దరు సభ్యుల ప్రమాణ స్వీకారం

- ఇద్దరు సభ్యులతో పాటు ప్రత్యేక ఆహ్వానితుని ప్రమాణ స్వీకారం
- ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి సమక్షంలో ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం
- ట్రస్ట్ బోర్డులో చెంచు గిరిజనులకు అవకాశం ఇవ్వడం పట్ల ఎమ్మెల్యే బుడ్డా హర్షం

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైల దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులుగా నియమితులైన సి. హెచ్. భరద్వాజ శర్మ, జి. గంగమ్మఎట్టకేలకు ప్రమాణ స్వీకారం చేశారు. ఈనెల 13న దేవస్థానం చైర్మన్‌తో పాటు పలువురు సభ్యులు ప్రమాణ స్వీకారం చేసినప్పటికీ శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డిని ప్రమాణ స్వీకారానికి ఆహ్వానించలేదంటూ ఇద్దరు సభ్యులు ప్రమాణ స్వీకారం చేయలేని సంగతి తెలిసిందే. ఈ క్రమంలో సోమవారం దేవస్థానం కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు వీరితో ప్రమాణం చేయించారు.

మిగతా 2లో




ప్రమాణస్వీకారోత్సవాలు నిర్వహిస్తున్న దృశ్యం

ఓఎస్‌పిలో కీలకంగా మారిన

## దంతాలు



8లో

బస్సు ప్రమాదం జరిగిన చోటనే పోస్టుమార్టం నిర్వహిస్తున్న దృశ్యం(ఫైల్)

హంద్రీకి నీటి విడుదల

## నిలిపివేత

8లో

శ్రీశైలం మల్లన్న సన్నిధిలో

## రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి

2లో



మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామికి చిత్రపటాన్ని అందిస్తున్న ఆలయ ఈఓ



గరుడనందీశ్వర స్వామికి పూజలు చేస్తున్న దృశ్యం

## మహానంది పుణ్యక్షేత్రంలో కార్తీక శోభ

- అభిషేక ప్రియుడికి అభిషేకాలు
- వైభవంగా కేదారేశ్వర స్వామి నోములు
- కన్నుల పండువగా జలహారతి

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది పుణ్యక్షేత్రం కార్తీక శోభను సంతరించుకుంది. కార్తీక మాసం మొదటి సోమవారం రోజున వేలాది మంది భక్తులు శ్రీ కామేశ్వరి సమేత మహానందీశ్వర స్వామివార్లను దర్శించుకున్నారు. భక్తులతో క్షేత్ర పరిసర ప్రాంతాలు కళకళలాడాయి. క్షేత్రానికి తరలి వచ్చిన భక్త జనవాహిణి ఆలయంలోని పుష్కరిణిలలో పుణ్య స్నానాలు ఆచరించి స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆలయంలోని ధ్వజస్థంబం, నందీస్థూపం, నాగులకట్ట, ఆలయ పరిసర ప్రాంతాలలో మహిళలు కార్తీక దీపాలను వెలిగిస్తూ భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అభిషేక ప్రియుడికి అభిషేకాలను నిర్వహించారు. కార్తీక మాసం ప్రత్యేకతను సంతరించుకొని కేదారేశ్వరస్వామి నోములను నిర్వహించుకున్నారు. భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డి,

మిగతా 2లో



జలహారతి గంగాదేవి పూజలను నిర్వహిస్తున్న దృశ్యం

# బైకు ప్రమాదం..బాధ్యతారాహిత్యం..!

(మొదటి పేజీ తరువాయి)

తాజాగా నాలుగురోజుల క్రితం జరిగిన స్లీపర్ బస్సు ఘటన వెనుక సామాన్య ప్రజల నుండి ప్రజా ప్రతినిధి వరకు అందరికి బాధ్యత ఉంది. ఈ బాధ్యత విస్మరించిన కారణంగానే 19మంది అమాయకులు ప్రాణాలు పోగొట్టుకున్నారు. సామాన్య ప్రజలు ప్రశ్నించే తత్వాన్ని కోల్పోయి ఏదోలాగా గమ్యస్థానం చేరుకుంటే చాలు అన్నట్లు వ్యవహరించడం ఈ ప్రమాద ఘటనలో ఒక కారణం. బస్సులో తీసుకోవాల్సిన రక్షణ చర్యలపై ప్రశ్నించకుండా సీటు దొరికింది..ఏదోలా గమ్యస్థానం చేరుకుంటే చాలు..అన్న ఆలోచన విపరీత పరిస్థితులకు కారణమైంది. బస్సులో ఎమర్జెన్సీ డోర్, అద్దాలు పగలగొట్టే సుత్తి, అగ్ని ప్రమాదాలను నివారించే ఫైర్ ఎగ్జింక్విషర్ వంటివి ఏవీ లేకపోయినా, అవి ఎందుకు లేవు అన్న ప్రశ్న ప్రయాణికుడి నుండి ఎదురుకాకపోవడం బస్సు ఆపరేటర్లకు వరంగా మారింది. వీటన్నింటిని ఎప్పటికప్పుడు తనిఖీలు చేసి ఆయా ప్రమాద నివారణ వస్తువులు ఉన్నాయా..లేదా..? బస్సు కండీషన్, బ్రేకింగ్ సిస్టం, డ్రైవర్ల పరిస్థితులపై నిఘా ఉంచాల్సిన అధికారులు లాంచాల మత్తులో పట్టించుకోకుండా వదిలేస్తున్నారు. తాజా ఘటన తర్వాత మేల్కొన్న అధికార యంత్రాంగం ఒకటి, రెండు రోజుల్లోనే వందల సంఖ్యలో బస్సులను తనిఖీ చేసి లోపాలపై చర్యలు తీసుకునే కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగితే ఇలాంటి ఘటనలకు అతి తక్కువ అవకాశాలు ఉంటాయి. బస్సులకు వాడే అద్దాలు, వాటిని బద్దలు కొట్టేందుకు ఉపయోగించే సుత్తులకు బస్సులో ఎక్కడోచోట ఉంచి ఆ విషయాన్ని ప్రయాణికులకు చెప్పడం అనేది అత్యంత అవసరమైన విషయంగా పరిగణించవచ్చు. విమాన ప్రయాణాల్లో విమాన ప్రయాణ సహాయకులు (ఎయిర్ హోస్టెస్) ప్రమాదాలు జరిగితే ప్రయాణికులు ఏం చేయాలి అనే విషయంపై విమానం బయలుదేరడానికి ముందే ప్రయాణికులకు వివరించినట్లుగా బస్సుల్లో కూడా డ్రైవర్ లేదా బస్సు సహాయకుడు ప్రయాణికులకు అద్దాలను బద్దలుకొట్టే పరికరాలు ఎక్కడ ఉన్నాయి..మంటలు చెలరేగితే ఆర్పడానికి అవసరమైన ఫైర్ ఎగ్జింక్విషర్ వినియోగించే విధానాలపై ప్రయాణికులకు చెప్పాల్సి ఉండగా బస్సు యాజమాన్యం బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారు.

**బైక్ ప్రమాదం జరిగినా పట్టించుకోని డ్రైవర్లు :** మోటార్ సైకిల్‌పై వెళుతూ డివైడర్‌ను ఢీకొని బైక్ నడిరోడ్డుపై పడినా దాని తప్పించుకుని నాలుగైదు వాహనాలు దాటి వెళ్లిపోయాయి కానీ బైక్ పడిపోయిన ఘటనను చూసిన డ్రైవర్లు తమ వాహనాలను సైడుకు నిలిపి ఆ బైక్‌ను అక్కడి నుండి తొలగించే ప్రయత్నం చేయకపోవడం అమానవీయమని ప్రజలు భావిస్తున్నారు. ఒకవేళ బైక్‌ను పక్కకు తీయడానికి పోలీసు నిబంధనలు అడ్డువస్తాయని భావిస్తే వెనుక వచ్చే వాహనాలనైనా అప్రమత్తం చేయాల్సింది పోయి ఎవరికి వారు తమకెందుకులే అన్నట్లుగా ముందుకు సాగిపోయారు. కనీసం పోలీసు అత్యవసర నంబర్ 100కు ఫోన్ చేసినా వారి నుండి తగిన సూచనలు అందుకునే అవకాశం ఉండేదని పేర్కొంటున్నారు. తాము బైక్‌ను పక్కకు తీయకపోగా కనీసం పోలీసులకు కూడా సమాచారం ఇవ్వకపోవడం బస్సు ప్రమాదాని కంటే ముందు బైక్‌ను దాటిపోయిన నాలుగైదు వాహనాల డ్రైవర్లది తప్పిదమే కదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. చివరగా శరవేగంతో దూసుకువచ్చి ప్రమాదానికి గురైన బస్సు డ్రైవర్ సైతం నిర్లక్ష్యం వహించడం మోటార్ సైకిల్‌ను ఢీకొని బస్సును మంటలను ఆహుతి చేయడం క్షణాల్లో జరిగిపోయింది. దీనికారణంగా 19మంది అమాయకులు తమ ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాద ఘటన వెనుక ప్రజా ప్రతినిధులు సైతం బాధ్యత వహించాల్సి ఉందని ప్రజలు స్పష్టం చేస్తున్నారు. బస్సులను నిరంతరం తనిఖీలు చేయించి రక్షణ చర్యలు తీసుకోవాల్సిన సందర్భంలో అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చి ఆయా తనిఖీలను చేపట్టకుండా అడ్డుకోవడం దారుణమని వారంటున్నారు. తనిఖీలు చేయకపోతే నిలదీయాల్సిన ప్రజాప్రతినిధులు తనిఖీలు చేయొద్దని ఒత్తిడి తెస్తుండడంతో అధికారులు సైతం విషయం వారిపై నెట్టి ముడుపులు తమ జేబులో పెట్టుకుంటున్నారని స్పష్టం చేస్తున్నారు. ఇప్పటికైనా సామాన్యుల నుండి ప్రజా ప్రతినిధుల వరకు అందరు ఇలాంటి జాగ్రత్తలు తీసుకుని సురక్షిత ప్రయాణం చేయాణం చేయాలని సర్వత్రా కోరుకుంటున్నారు.

# అన్నదాత "వర్రీ"

(మొదటి పేజీ తరువాయి)

ఈ ఏడాది రైతన్నకు కష్టానికి తగ్గ పలితాలు రాక .. తీవ్రనష్టాలను చవిచూసే ప్రమాదకర వాతావరణం ఏర్పడింది.. అనావృష్టి అన్నదాతను అతలాకుతలం చేసింది.. ఖరీస్ పంటలు వర్షార్పణం అయ్యాయనే చెప్పవచ్చు.. ముందుగా ఉల్లిరైతు పంట దిగుబడులు రాక ధరలు చేతికందక లక్షల రూపాయలు పెట్టుబడి రూపంలో నష్టాలను చవిచూశారు.. ఇదంతా కర్నూలు జిల్లా వ్యవసాయ మార్కెట్‌లో రైతుల క ష్టాలును పాలకులు చూసిందే.. అలాగే లమోట రైతుకు వార్షల బెడద తప్పలేదు.. ధరాఘాతుకం అంతకంటే ఎక్కువగానే ముంచేసింది.. ఇక పత్తిపంట చేతికొచ్చింది ఇంటికి తెచ్చుకుందాం అంటూ ఉండగానే వానలు అదికంగా కురుస్తూ చెట్టుపైనే తెల్లని పత్తి తడిసి ముద్దగా కనిపిస్తుంది.. చాలా పంట నేల పాలు అయిన నేపద్యంలో రైతులకు నష్టాలు తెచ్చిపెట్టింది. వరిపంట చేతికి అందుతుందని అన్న ఆనందంలో ఉన్న రైతులకు ఇలానే ఇటీవల కురుస్తున్న గాలి వానల కారణంగా వరి పంట నేలకు వరిగింది.. వరి కంకుల నుండి రాలిపోయి అకాల నష్టాలతో వర్రీగా రైతన్నను నిలిపింది. ఇలా ఖరీఫ్ పంటలన్ని కష్టాలతో కూడిన పనులు చేసినా నష్టాలతో కూడిన అప్పులు తెచ్చింది.. ఇంత నష్టాలు చవిచూసిన రైతాంగానికి మొంథా తుఫాన్ మరెంత దెబ్బ తీస్తుందనే భయం రైతాంగంలో నెలకుంది.

**నష్టాలపై లెక్కకు రాని యంత్రాంగం .. :** పంట నష్టాలపై పాలక ప్రభుత్వం ఉల్లి రైతుకు నష్టాలు లేకుండా దిద్దుబాటు చర్యలు తీసుకుని ఎకరానికి రూ. 50 వేలు ప్రకటించినా అవి కొందరికి మాత్రం చేరినట్టు తెలుస్తుంది. ఆ రోజుల్లో వ్యవసాయ మార్కెట్‌లో ఉల్లి పంట విక్రయానికి ఉన్న రైతుకు మాత్రమే కాస్తా ఊరట అందినట్లు సమాచారం. ఇక పత్తి, టమోట, వరి రైతుల పంట నష్టాలను లెక్కలు తీసే ఆలోచన కూటమి పాలకులు తీసుకుంటారా.. పంటల బీమాను అందించే చర్యలు చేపట్టాలని రైతు విభాగ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. రైతును విస్మరిస్తే ప్రభుత్వాలకు పట్టగతులు ఉండవని ప్రజా సంఘాలు బామాటంగా పేర్కొంటున్నాయి.

## శ్రీశైలం మల్లన్న సన్నిధిలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** కార్తీక మాసం సందర్భంగా శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి దర్శించుకున్నారు.దర్శనార్థమై సోమవారం వేకువజామున ఆలయ రాజగోపురం వద్ద మంత్రికి ఈవో శ్రీనివాసరావు,అధికారులు, అర్చక స్వాములు ఆలయ మర్యాదలతో ఆహ్వానం పలికారు. ప్రత్యేక పూజలు అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనలు వల్లించగా..ఈవో శేష వస్త్రం, లడ్డూ ప్రసాదాలు,చిత్రపటంతో మంత్రిని సత్కరించారు.

# ఎట్టకేలకు ఆ ఇద్దరు సభ్యుల ప్రమాణ స్వీకారం

(మొదటి పేజీ తరువాయి)

చంద్రవతి కల్యాణ మండపములో జరిగిన ఈ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు బుడ్డా రాజశేఖరరెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు.దేవస్థాన ధర్మకర్తల మండలి అధ్యక్షులు పోతుగుంట రమేష్‌నాయుడు,ధర్మకర్తల మండలి సభ్యులు ఎ. అనిల్‌కుమార్ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమములో నియామకం కాబడిన ఇద్దరు సభ్యులైన సి.హెచ్. భరద్వాజ శర్మ జి.గంగమ్మ,ప్రత్యేక ఆహ్వానితులు ఎ.శ్రీనివాసులు వారిని కార్యనిర్వహణాధికారి వారు ముందుగా స్వాగతించారు. అనంతరం సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డిమాట్లాడుతూ..అక్టోబరు 16న భారత ప్రధాని క్షేత్ర పర్యటన ద్విగ్విజయం అయినందుకు ముందుగా అందరికీ ధన్యవాదాలు తెలిపారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయ సహాయ సహకారాలతో శ్రీశైల క్షేత్ర అభివృద్ధిలో నూతన ధర్మకర్తల మండలి కృషి చేయాలని, సామాన్య భక్తులకు వసతి,దర్శన సౌకర్యాలను విస్తృతస్థాయిలో అమలు చేయాలని అన్నారు. అలాగే నూతన ధర్మకర్తల మండలిలో చెంచు గిరిజనులకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించడం హర్షించదగ్గ విషయమన్నారు.రాష్ట్ర సీఎం నారా చంద్రబాబునాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, శ్రీశైల క్షేత్ర అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధను కనబరుస్తున్నారన్నారు.ప్రణాళిక బద్దంగా క్షేత్రాన్ని అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. అనంతరం ధర్మకర్తల మండలి అధ్యక్షులు పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ.. అధికారుల సమన్వయంతో కార్తికమాసంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లను చేయడం జరుగుతుందన్నారు.అక్టోబరు 31వ తేదీన జరిగే కృష్ణమ్మహారతి,నవంబరు 14న జరిగే కోటి దీపోత్సవం, నవంబరు18వ తేదీన జరిగే తెప్పోత్సవం ఏర్పాట్లను కూడా పకడ్బందీగా చేయడం జరుగుతుందన్నారు.భక్తులకు మరిన్ని సౌకర్యాలను కల్పించడం జరుగుతుందన్నారు. అనంతరంకార్యనిర్వహణాధికారి యం.శ్రీనివాసరావు మాట్లాడుతూ నూతన ధర్మకర్తల మండలి సహాయ సహకారాలతో, ప్రభుత్వాల ఆదేశాలకు అనుగుణంగా అమలు పరుస్తూ శ్రీశైల క్షేత్ర మరిన్ని అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందన్నారు.రోజురోజుకు పెరుగుతున్న భక్తులరద్దీకి అనుగుణంగా ఆయా ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా ప్రమాణస్వీకారం చేసిన సి.హెచ్. భరద్వాజశర్మ,జి. గంగమ్మలు మాట్లాడుతూ.. ధర్మకర్తల మండలిలో అవకాశం రావడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు.తమ శాయ శక్తులా దేవస్థానం అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమములో పలువురు దేవస్థాన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



శ్రీ చౌడేశ్వరీ అమ్మవారి

## ఆలయ అభివృద్ధికి విరాళం

**బనగానపల్లెరూరల్‌మేజర్,న్యూస్ః** బనగానపల్లె మండల పరిధిలోని నందవరం గ్రామంలో వెలిసిన సాక్షిమాత శ్రీ చౌడేశ్వరీ అమ్మవారి ఆలయ అభివృద్ధికి నంద్యాల జిల్లా నందవరం గ్రామ వాస్తవ్యులు కీ.శే. పన్నీరు బ్రహ్మయ్య ఆచారి కుమారుడు మరియు మనువరాలు పన్నీరు. శేషయ్య ఆచారి, పన్నీరు సుప్రజ మరియు వారి కుటుంబ సభ్యులు ఆలయ అభివృద్ధికి రూ.25116వేల రూపాయల విరాళాన్ని ఆలయ అభివృద్ధి కమిటీ ఛైర్మెన్ పి.వి కుమార్ రెడ్డి సమక్షంలో ఆలయ అర్చకులకు అందజేశారు.



# మహానంది పుణ్య క్షేత్రంలో కార్తీక శోభ

(మొదటి పేజీ తరువాయి)

ఏఈవో మధులు ఆలయ పర్యవేక్షణ చేశారు. భక్తులకు ఉచిత పాలు, మజ్జిగ వితరణ చేశారు.

**కన్నుల పండువగా జలహారతి:** మహానంది పుణ్య క్షేత్రంలో సోమవారం సాయంకాలం జలహారతి కార్యక్రమాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. స్వామి, అమ్మవార్లను ఉత్సవంగా తీసుకొని వచ్చి భయటి పుష్కరిణిల వద్ద కొలువు తీర్చారు. ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డిచే వేదపండితులు బ్రహ్మశ్రీ చందూరి రవిశంకర అవధాని, నాగేశ్వరశర్మ, హనుమంతరాయ శర్మల వేదమంత్రాలతో గంగాదేవికి విశేష పూజలను నిర్వహించారు. అనంతరం అర్చకులు మూలస్థానం శివశంకరశర్మ, టంగుటూరి రాజమాణిక్య శర్మ, సురేంద్రనాథ్ శర్మ, మణికంఠ శర్మ, రఘుకుమార్ శర్మలు గంగాదేవి అమ్మవారికి వివిధ రకాల హారతులతో గంగా హారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు వేలాదిగా పాల్గొని ఈ గంగా హారతులను తిలకించారు.







## పోలీసు విధులు, ఆయుధాల గురించి విద్యార్థులకు అవగాహన

ప్యాపిలి, మేజర్‌న్యూస్‌ః పోలీసుల విధులు, వారు వినియోగించే ఆయుధాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు ప్యాపిలి ఎస్సై మధుసూదన్ తెలిపారు. పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం ప్యాపిలి పోలీసుస్టేషన్‌లో విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వ్యాసరచన పోటీలు నిర్వహించగా, అందులో ప్రతిభ చూపిన విజేతలకు ఎస్సై మధుసూదన్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సైలు రాకెట్ల శ్రీనివాసులు, మురళీ, పాఠశాల సిబ్బంది, పోలీసులు, విద్యార్థులు పాల్గొన్నారు.


విద్యార్థులకు ఆయుధాల గురించి వివరిస్తున్న ఎస్సై మధుసూదన్

## జాబ్ కార్డు ఉన్న వారందరూ ఈ కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలి

-ఉపాధి హామీ పథకం ఏపీవో హేమ సుందర్



తుగ్గలి,మేజర్‌న్యూస్‌ : ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డులు కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఫీల్డ్ అసిస్టెంట్ ల దగ్గరకు వెళ్లి ఈ కేవైసీ చేయించుకోవాలని ఉపాధి హామీ పథకం అడిషనల్ ప్రోగ్రాం అధికారి హేమ సుందర్ పేర్కొన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూజాబ్ కార్డులు కలిగి ఉన్నవారు ఉపాధి హామీ పథకం కార్యానికి వచ్చి జాబ్ కార్డులు యాక్టివ్ గా ఉన్నాయా లేదా చెక్ చేసుకోవాలి అన్నారు. అలాగే జాబ్ కార్డు కలిగిన వారు తప్పకుండా ఈ కేవైసీ నమోదు చేయించుకోవాలన్నారు. అలా ఈ కేవైసీ చేయించుకొని పక్షంలో భవిష్యత్తులో ఉపాధి హామీ పని చేయడానికి అనర్హులుగా పేర్కొనబడతారన్నారు. నవంబర్ ఆఖరి వరకు పనులను గుర్తించే కార్యక్రమాన్ని ఫీల్డ్ అసిస్టెంట్లకు మేటీలకు ఇదివరకే చెప్పడం జరిగింది అన్నారు. ఖరీఫ్ సీజన్ ముగిసిన వెంటనే ఉపాధి హామీ పనులను చేపట్టి ఆరులైన వారందరికీ పనులను కల్పిస్తామన్నారు. కావున ఎవ్వరు వలస వెళ్లాల్సిన అవసరం లేదన్నారు.

## రైతులకు ఎకరాకు రూ. 50వేలు ఇవ్వాలి


వినతి పత్రం ఇస్తున్న వామపక్ష నాయకులు

దేవనకొండ ,మేజర్ న్యూస్ : అధిక వర్షాలు వలన తీవ్రంగా నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు 50 వేలు ప్రభుత్వం ఇవ్వాలని వామపక్షాల నాయకులు మద్దిలేటి శెట్టి,వీరశేఖర్, నర్సారావ్ ఆధ్వర్యంలో రైతులతో కలిసి సోమవారం స్థానిక వ్యవసాయ శాఖ,తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు తమ పంటలకు ఎకరాకు 60 నుండి లక్ష వరకు పెట్టుబడులు పెట్టుకొని పంటలు రాకపోవడంతో పూర్తిగా నష్టపోయారని కాబట్టి రైతుల పార్టీ అని చెప్పుకుంటున్న కూటమి ప్రభుత్వం రైతుకు ఎకరాకు 50 వేలు ప్రకటించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్ సుదర్శనమ్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ బజారి,రంగస్వామి,రామాంజి,సుధాకర్,రవీంద్ర,దస్తగిరి, భాస్కర్,సుబ్బయ్య, పాల్గొన్నారు.

## తైక్వాండో పోటీల్లో క్రీడాకారులకు పతకాలు

కల్లూరు, మేజర్‌న్యూస్ ః అనంతపురంలో ఈ నెల 25, 26వ తేదీల్లో జరిగిన రాష్ట జూనియర్ తైక్వాండో చాంపియన్ షిప్‌లో కర్నూలు జిల్లాకు చెందిన క్రీడాకారులు (బాలురు, బాలికలు) పసిడి, రజక, కాంస్య పతకాలు సాధించారు. ఓవరాల్‌గా కర్నూలు జిల్లా రెండోస్థానం కైవసం చేసుకుంది. ఈ న1న, నవంబరు 2న బెంగళూరులో జరిగే జాతీయ స్థాయి పోటీలలో పాల్గొంటా రని జిల్లా ట్రెజరర్ బిలాల్, జిల్లా ఇంచార్జ్ వెంకటేశ్వర్లు, కోచ్ ఎన్ నాగన్న, క్రీడాకారులు పాల్గొన్నారు.



పతకాలు సాధించిన కర్నూలు జిల్లా క్రీడాకారులు

## విద్యార్థులు క్రీడాస్ఫూర్తిని కలిగి ఉండాలి

మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ

డోన్, మేజర్‌న్యూస్‌ః క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, విద్యార్థులు విద్యతోపాటు క్రీడాస్ఫూర్తిని కలిగి ఉండి ప్రతిభను కనబరచాలని డోన్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ అన్నారు. పట్టణ సమీపంలోని శ్రీకోట్ల విజయభాస్కరరెడ్డి స్టేడియంలో సోమవారం డివిజన్ స్థాయి పాఠశాల విద్యార్థుల క్రీడా పోటీలను మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే కాకుండా, శారీరక, మానసిక ధృఢత్వాన్ని, ఆరోగ్యాన్ని బలోపేతం చేస్తాయన్నారు. కావున తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులను క్రీడల పట్ల ప్రోత్సహించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో పోటీ నిర్వాహకులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు పాల్గొన్నారు.



## నంద్యాల యువకవి, రచయితకు ఎం.ఎండి.రఫీకి అన్నమయ్య సాహితీ" పురస్కారం

నంద్యాలటౌన్,మేజర్ న్యూస్ : నంద్యాల సాహితీసంస్థలలో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ తెలుగు భాషా వైభవానికి కృషి చేస్తున్న అధ్యాపకులు ఎం.ఎండిరఫీకి" అన్నమయ్య సాహితీ"పురస్కారందక్కింది." జాతీయస్థాయిలో గుర్తింపు పొందిన శ్రీ శ్రీ కళావేదిక" ప్రతిభ మీది – పట్టాభిషేకం మాది" అనే నినాదంతో సాహితీ వేత్తలను ప్రోత్సహిస్తున్న సాహితీ సంస్థ ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లాలోని మదనపల్లె పట్టణములో శ్రీరామ కమ్యూనిటీలో అన్నమయ్య సాహితీ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. అధ్యాపకులు ఎండి. రఫీఅన్నమయ్య సాహిత్యం ఉత్సవాలలో "తెలుగు భాష మాధుర్యం" కవితా శీర్షికను, నేటి రైతులు -వ్యవసాయం కవితా శీర్షికను, రాగయుత్తంగా చదివి సాహితీ ప్రియులను, సాహితీవేత్తలను, శ్రోతలను,ఉపాధ్యాయులను, విద్యార్థులను, అలరింపచేశారుశ్రీ శ్రీ కళావేదిక వారు తెలుగు భాషాభివృద్ధిలో తెలుగు కళలు,



సాహిత్యంలో విశిష్ట సేవలందిస్తున్న కవులకు, రచయితలకు,కళాకారులకు, సాహితీవేత్తలకు "అన్నమయ్య సాహితీ "పురస్కారాలతోసత్కరించారు.నంద్యాల పట్టణంలో కళాశాలలో అధ్యాపకునిగా విధులు నిర్వహిస్తున్న ఎం ఎండి.రఫీ దశాబ్ద కాలంగా వివిధ పత్రికలకు వ్యాసాలు కవితలు రాస్తూ , ముస్లిం రచయితల సంఘం అధ్యక్షులుగా ఉండి కవి సమ్మేళనాలు నిర్వహిస్తూ, స్వాతంత్ర సమరయోధుల జీవిత విశేషాలు, అనేక జాతీయ నాయకుల జీవిత విశేషాలు తెలిపే అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సమాజములో మంచి యువకవిగా, రచయితగా, సాహితీవేత్తగా గుర్తింపు పొందారు.ఎం.డి.రఫీ'ప్రతిభను–సాహితీ సేవల" ను గుర్తించిన శ్రీ శ్రీ కళావేదిక జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి భూషణం, జాతీయ ప్రధాన కార్యదర్శి పార్థసారథి,జాతీయ గౌరవ సలహాదారు రామ్మూర్తి , కోఆర్డినేటర్ మోహన వల్లి,కన్వీనర్ అశోక్ కుమార్, రిటైర్డ్ విద్యాధికారి గోపాల కృష్ణ , తదితరులు ఎంఎన్నమయ్య సాహితీ" పురస్కారము ప్రదానం చేసి ఎం.ఎండి.రఫీని జ్ఞాపిక, శాలువా సన్మాన పత్రం అందజేసి ఘనంగా సత్కరించారు. పురస్కారం అందుకున్న ఎండి.రఫీని నంద్యాల వివిధ సాహితీ సంస్థల ప్రతినిధులు డాక్టర్ రవీంద్రనాథ్ ,సమ్మద్, డా.హయగ్రీవాచార్యులు, డా.గెలివిసహదేవుడు, డా.రమణమూర్తి , శ్రీనివాసమూర్తి, డాక్టర్ ఉదయ్ శంకర్ ,మూర్తుజా, ఉత్తమ ఉపాధ్యాయులు,శేష ఫణి,మహబూబ్ బాషా శ్రీనివాసరెడ్డి,తదితరులు అభినందించారు.

## తితిదే ఆధ్వర్యంలో నాలుగు ఎస్సీ కాలనీలలో మంగళ కైశిక ద్వాదశి వేడుకలు

-డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే

ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ : కార్తిక శుద్ధ ద్వాదశిని పురస్కరించుకుని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నాలుగు ఎస్సీ కాలనీలలో మంగళ కైశిక ద్వాదశి వేడుకలు నిర్వహించనున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. ఆళ్లగడ్డ పట్టణంలోని ఆదర్శ అభ్యుదయ నగర్ కాలనీలోని శ్రీరామాలయం వద్ద సోమవారం కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆళ్లగడ్డలోని ఆదర్శ అభ్యుదయ నగర్ కాలనీలోని శ్రీరామాలయం,నంద్యాలలోని పొన్నాపురం, ఎస్సీకాలనీలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం, కోడుమూరు మండలం వర్కూరు గ్రామంలోని ఎస్సీ కాలనీలోని శ్రీరామాలయం, గూడూరు మండలం పెంచికలపాడు గ్రామంలోని ఎస్సీకాలనీలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి దేవస్థానాలలో కార్తిక శుద్ధ ద్వాదశిని పురస్కరించుకుని మంగళ కైశిక ద్వాదశి కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు సత్యవంతుడు అనే మాల దాసరి తన సత్యనిష్ఠ ద్వారా శ్రీమహావిష్ణువుని ఏ విధంగా సేవించి విష్ణు పదం పొందాడో తెలుపుట కొరకు హరిదాసులను ప్రోత్సహించుటకై తిరుమల తిరుపతి దేవస్థానములు ఉమ్మడి రాష్ట్రం అంతటా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని అందులో భాగంగానే ఈ కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తి.తి.దే.హిందూ ధర్మ ప్రచార మండలి సభ్యుడు టి.వి. వీరాంజనేయ రావు, శ్రీరామాలయం ధర్మకర్త బత్తుల శేషపాములేటి, అర్చకులు రామారావు, కార్యవర్గ సుబ్బారావు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.


కరపత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం

## వర్క్ ఫ్రమ్ హెూమ్ ఉద్యోగాల పేరుతో మోసపోయిన బాధితులకు న్యాయం చేస్తాం

-ఆళ్లగడ్డ డియస్పి ప్రమోద్

దొర్నిపాడు మేజర్ న్యూస్ : వర్క్ ఫ్రమ్ హెూమ్ ఉద్యోగాల పేరుతో వెల్త్ అండ్ హెల్త్ కంపెనీ పేరుతో మోసపోయిన బాధితులకు న్యాయం చేస్తామని ఆళ్లగడ్డ డియస్పి ప్రమోద్ బాధితులకు సూచించారు ఈ సందర్భంగా బాధితుల సమావేశంలో డియస్పి ప్రమోద్ మాట్లాడుతూ వెల్త్ అండ్ హెల్త్ కంపెనీ నిందుతులను ఇప్పటికే



అరెస్ట్ చేశామని వారి నుండి సుమారు 9కోట్లరూపాయలు డబ్బులు రికవరీ చేశామని ఇంకా వారి ఆస్తులను జప్తు చేసి బాధితులకు న్యాయం చేస్తామని ఎవరు ఆందోళన చెందవద్దని ఆయన సూచించారు ఎలాంటి ఘర్షణలు దిగకుండా ఉండాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ డియస్పి ప్రమోద్, ఆళ్లగడ్డ రూరల్ సిఐ మురళీధరరెడ్డి ఎస్ ఐ రామిరెడ్డి ఏ ఎస్ ఐ రంగయ్య పోలీస్ సిబ్బంది బాధితులు పాల్గొన్నారు

## అక్రమ మద్యం ఆపేసిన వారికి జీవనోపాధి

కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ ః నాటుసారా రహిత జిల్లాగా ప్రకటించిన తర్వాత అక్రమ మద్యం కార్యకలాపాలను ఆపిన వారికి తగిన ప్రత్యామ్నాయంగా జీవనోపాధి అందించడం ద్వారా దానిని నిలబెట్టుకోవడానికి నగరంలో అక్రమ కార్యకలాపాలు ఆపిన 10మంది లబ్ధిదారులకు కలెక్టర్ డా.ఏ సిరి సోమవారం రూ. 20లక్షలు విలువ చేసే 5ఆటోలు, ఐదు మందికి లోన్ చెక్కులను పంపిణీ చేసినట్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమీషనర్ శ్రీదేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమీషనర్ ఎన్‌ఫోర్స్‌మెంట్ జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారి సుధీర్ బాబు, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రాజశేఖర్ గౌడ్, రామకృష్ణారెడ్డి, ఎస్ఐలు చంద్రహాస్, రెహనాలు పాల్గొన్నారు.


ఆటో తాళం అందచేస్తున్న కలెక్టర్ డా.ఏ సిరి

## కార్యకర్తలకు అండగా ఉంటాం

మంత్రాలయం, మేజర్ న్యూస్ : వైఎస్సార్‌సిపి కార్యకర్తలకు ఎల్లప్పుడు అండగా ఉంటామని వైఎస్సార్‌సిపి జిల్లా ఉపాధ్యక్షుడు ప్రదీప్‌రెడ్డి పేర్కొన్నారు. వైఎస్సార్‌సిపి మైనార్టీ సెల్ జిల్లా నాయకులు ఉమెన్ బాష అమ్మ మహబూబ్ బీ అనారోగ్యంతో బాద పడుతోంది. అలాగే శివన్న కుమారుడు సంపత్ రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. వీరు ఇరువురిని ప్రదీప్‌రెడ్డి పరామర్శించి, ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపి నాయకులు భీమ్‌రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, మురళీరెడ్డి, పాల్గొన్నారు.


బాధితురాలిని పరామర్శిస్తున్న వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు

సూర్య www.suryaa.com



# తుఫాన్ హెచ్చరిక..ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతో రానున్న మూడు రోజులపాటు జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు, తుఫాన్ ఈదురు గాలులు ప్రభావం అధికంగా ఉంటుందని ప్రభుత్వం ఎల్లో అలెర్ట్ హెచ్చరికలు జారీ చేయడం జరిగిందని కావున ఉన్నందున ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఆళ్లగడ్డ రూరల్ సీ.ఐ మురళీధర్ రెడ్డి సూచించారు. వాతావరణ శాఖ హెచ్చరికల ప్రకారం నేటి నుండి 29వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా భారీవర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. ముఖ్యంగా 28వ తేదీ అర్ధరాత్రి లేదా 29వ తెల్లవారుజామున తుఫాన్ తీరం దాటే అవకాశం ఉందని ఆమె పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపడుతోందని ఆయన వెల్లడించారు. ఆళ్లగడ్డ రూరల్ పోలీస్ సర్కిల్ పరిధిలో నిఆళ్లగడ్డ, చాగలమర్రి, ఉయ్యాలవాడ, దొర్నిపాడు మండలాల లోని ప్రజలందరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా పురాతన



సీఐ మురళీధర్ రెడ్డి

ఇండ్లు , మట్టి మిద్దెలు , పూరి గుడిసెల్లో నివసించే వారు సురక్షిత ప్రాంతాలలో తల దాచుకోవాలని సీఐ మురళీధర్ రెడ్డి సూచించారు.వాగులు, చెరువులు, చెట్లు, తీర ప్రాంతాలకు దూరంగాఉండాలన్నారు. తెలుగుగంగ, వాగులు, వంకలు, చెరువులలో చేపల వేటకు వెళ్లే మత్స్యకారులు చేపల వేటకు కూడా వెళ్లరాదని సూచించారు. ప్రజలు అత్యవసరమైతే తప్ప ఎవరూ ఇళ్ల నుండి బయటికి వెళ్లరాదని సి.ఐ మురళీధర్ రెడ్డి స్పష్టం చేశారు. ఏదైనా సమస్య తలెత్తిన పక్షంలో తక్షణమే స్థానిక అధికారులకు సమాచారం ఇవ్వాలని, ప్రజల ప్రాణ–ఆస్తి నష్టం జరగకుండా అధికారులు నిరంతరం ప్రజలతో పర్యవేక్షణలో ఉంటారని సిఐ మురళీధర్ రెడ్డి వివరించారు.

# అమకతాడు టోల్‌గేటు నిందితులు అరెస్టు

**రూ.25 లక్షలు స్వాధీనం**
**వివరాలు వెల్లడించిన సిఐ మధుసూధన్‌రావు,ఎస్సై జి.కృష్ణమూర్తి**

**కృష్ణగిరి,మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని అమకతాడు టోల్‌గేటు వద్ద జరిగిన చోరీ నిందితులను అరెస్టు చేశామని వెల్దుర్తి సిఐ మధుసూదన్‌రావు ,కృష్ణగిరి ఎస్సై జి.కృష్ణమూర్తి తెలిపారు. సికింద్రా బాద్‌కు చెందిన వెండినగల వ్యాపారి ఆర్.ప్రవీణ్ రావల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు..కేసు నమోదు చేసుకొని గాలింపు చేపట్టామన్నారు. ఆదివారం తెల్లవారుజామున బస్సులో ప్రయాణిస్తూ.. అమకతాడు టోల్‌గేటు వద్దకు బస్సు



రాగానే నిందితులు ఇద్దరు నగదు సంచిని తీసుకొని దిగి వెళ్లిపోయినట్లు బాధితుడు తెలిపాడని అన్నారు.బాధితుడు అందించిన సమాచారంతో దర్యాప్తు చేపట్టామన్నారు. కర్నూలు సమీపంలోని ఎంగన్నబావి దగ్గర చింతచెట్ల సమీపంలో ఇరువురు వ్యక్తులు తమ పోలీసు జీపులను చూసి పారిపోవుటకు యత్నించడంతో అనుమానం వచ్చి నిలదీ యడంతో గుట్టు రట్టు అయ్యిందని అన్నారు.నిందితులు ఇరువురు ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మహుమ్మద్ షహీద్,సుహేబ్‌లను అరెస్టు చేసి వారి నుండి రూ.25 లక్షలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.సోమవారం సాయంత్రం ఇరువురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని సిఐ మధుసూధన్‌రావు,ఎస్సై జి.కృష్ణమూర్తి తెలిపారు.

# రైతులకుజరిగిన పంట నష్టానికి ప్రభుత్వం ఇస్తుందా.. తెలుగ అధికారులు ఇస్తారా

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :**ఇటీవల ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలతో చాగలమర్రి మండల పరిధిలోని డి వనిపెంట సమీపంలోని 34వ కిలోమీటర్ వద్ద తెలుగు గంగ ప్రధాన కాలువకు గండిపడి తెలుగు గంగ నీరు పంట పొలాల లో ప్రవహించి రైతులు భారీగా నష్టపోవడం జరిగిందని మాజీ శాసనసభ్యులు గంగుల బిజేంద్రారెడ్డి సోమవారం గండిపడిన కాలువను పంటచేలను చూడడం జరిగింది. సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గంగుల నాని మాట్లాడుతూ ఇటీవల ఎడతెరపి లేకుండా కురిసిన భారీ వర్షాల వల్ల తెలుగు గంగ ప్రధాన కాలువ 84 కిలోమీటర్ వద్ద 34వ బ్లాక్ సమీపంలో ప్రధాన కాలువ లైనింగ్ పూర్తిగా దెబ్బతిని భారీ గండిపడడం జరిగింది. అధికారులు తాత్కాలికంగా గండినైతే పూడ్చారు కానీ, పంట పొలాల్లోకి ప్రవహించిన తెలుగుగంగ నీరు వల్ల పెద్ద బయన్న, చిన్న బయన్న,తిరుపేలు, వెంకటపతి, వెంకటసుబ్బయ్య, వెంకటరమణ, హనుమంతు మరి కొంతమంది రైతుల పొలాల్లో వేసిన కంది, పత్తి, మొక్కజొన్న, మినుము పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని దెబ్బతిన్న పంటలకు పరిహారం రైతులకు, ప్రభుత్వ విస్తుందా, లేక తెలుగు గంగఅధికారులు ఇస్తారా తేల్చాలని డిమాండ్ చేశారు.2007 తెలుగు లైనింగ్ పనులు జరిగాయని, అప్పటి నుంచి 2019 లో వైసిపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తెలుగు



నీట మునిగిన పత్తి పంట చూస్తున్న మాజీ ఎమ్మెల్యే గంగుల నాని

గంగకు పూర్తి మరమ్మత్తు పనులను చేపట్టడం జరిగిందన్నారు 34 కిలోమీటర్ల వద్ద గండి పడడం జరిగిందని దీంతో సుమారు 100 ఎకరాల నష్టం రైతులకు సంబంధించిన నష్టం జరిగిన రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందన్నారు గత గత ప్రభుత్వంలో విపత్తు వల్ల నష్టాలు సంభవిస్తే క్రాఫ్ ఇన్సూరెన్స్ ప్రభుత్వం చెల్లించి ఆ నష్టాన్ని పూర్చడం జరిగిందన్నారు ఈ ప్రభుత్వం క్రాఫ్ ఇన్సూరెన్స్ ను రద్దు చేయడంతో రైతులకు కష్టాలు వచ్చాయన్నారు. కావున ప్రభుత్వం వెంటనే తెలుగు గంగ కాల్వ గండి తెలుగంగ మెయింటెనెన్స్ నుండి పూడ్చుకోవడం జరుగుతాదని, రైతులకు జరిగిన నష్టాన్ని ఎవరు ఇస్తారో తెలియచేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ స్పందించి రైతులను ఆదుకోవాలని కోరారు.

# పోలీసు ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 140 ఫిర్యాదులు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల జిల్లా కేంద్రంలోని బొమ్మలసత్రం వద్ద ఉన్న జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్జా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో 140 ఫిర్యాదులు స్వీకరించినట్లు జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ తెలిపారు. ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తి స్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు. ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని ఎస్పీ పోలీసులను ఆదేశించారు. కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి డబ్బులు తీసుకుని మోసం చేయడం, తదితర సమస్యలపై వినతులు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు, తదితరులు పాల్గొన్నారు.



వినతులు స్వీకరిస్తున్న జిల్లా పోలీసులు

## భారీ వర్షాలు..రైతులు అప్రమత్తంగా ఉండాలి

**మండల ఏఓ మల్లేష్ కుమార్**

**సి.బెలగల్ మేజర్ న్యూస్ :** మండలవ్యవసాయ కార్యాలయం నందు సోమవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో వ్యవసాయ అధికారి జి .మల్లేష్ కుమార్ మాట్లాడుతూ రాగల 12 గంటలలో తుఫాన్ గా మారే అవకాశం ఉందని కావున రైతు సోదరులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ముఖ్యంగా రైతులు పత్తితీత పనులను నిలుపుకోవాలని తెలిపారు. ప్రస్తుతం పత్తి, కంది అదేవిధంగా వరి,మొక్కజొన్న పంటలలో తీసుకోవాల్సినటువంటి జాగ్రత్తలను రైతులకు తెలియజేయాలని విఏఓలకు ఆదేశించారు. పంట పొలాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.పంటలు పూత,గింజ దశలో వున్నందున రైతులు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.అత్యవసర పరిస్థితులలో కింద కనబరిచిన 8341305863 టోల్ ఫ్రీ నెంబర్ కు డయల్ చేయవచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది ఏఈవోలు మరియు గ్రామ వ్యవసాయ సహాయకులు, ఎంపీఈవోలు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు బి.శివ కేశవ ఎంపిక



జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన బి. శివ కేశవ

**తుగ్గలి,మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన తుగ్గలిలోనే నోవీ హైస్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న బి. శివకేశవ అనే విద్యార్థి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు ఫిజికల్ డైరెక్టర్ పి. ఇమ్రాన్ భాష తెలిపారు. సోమవారం పత్తికొండ పట్టణంలో జరిగిన అండర్ 14 కబడ్డీ పోటీలలో బి. శివకేశవ అనే విద్యార్థి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తిప్పయ్య క్రీడాకారుని అభినందించారు.

# ప్రజా దరఖాస్తులను నాణ్యతతో పరిష్కరించండి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన దరఖాస్తులను నాణ్యతతో ప్రజలు సంతృప్తి చెందే రీతిలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్‌ఎస్ హాల్‌లో జాయింట్ కలెక్టర్ కార్తీక్, డీఆర్వో రామునాయక్, డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ అర్జీదారులు సమర్పించిన ప్రతి అర్జీని చదివి నాణ్యతతో నిర్ణీత కాల పరిమితిలోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. గత రెండు వారాల్లో రీ ఓపెన్ అయిన దరఖాస్తులు 481 ఉన్నాయని ప్రధానంగా రెవెన్యూ, సర్వే విభాగాల్లో అధికంగా ఉన్నాయని వెంటనే స్పందించి క్లియర్ చేయాలని తహశీల్దార్లు, ఆర్డీవోలను కలెక్టర్ ఆదేశించారు. ఈకార్యక్రమంలో 282మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి దరఖాస్తులు సమర్పించారు.



అర్జీలను స్వీకరిస్తున్న కలెక్టర్ రాజకుమారి

# సచివాలయ సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ



సచివాలయానికి తాళం వేసిన దృశ్యం

**దేవనకొండ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని జిల్లెడుబుడకల గ్రామ సచివాలయ సిబ్బంది అయినటువంటి 9మందికి యంపిడిఒ జ్యోతి సోమవారం షోకాజ్ నోటీసులు జారీ చేసింది.సోమవారం 11 గంటల తరువాత కూడ సచివాలయానికి ఆయా శాఖల అధికారులు హజరు కాలేదని సచివాలయానికి తాళం వేసిన దృశ్యాలతో సిబ్బంది విధుల పట్ల అలసత్వం వహిస్తున్నారంటూ గ్రామ ప్రజలు సోషల్ మీడియా ద్వారా ఆగ్రహం వ్యక్తం చేశారు.దీంతో వెంటనే స్పందించిన యంపిడిఒ విచారించి విధులకు హాజరు కాని 9మంది సిబ్బందికి నోటీసులు జారీ చేసి వివరణ ఇవ్వాలని ఆదేశించింది.నోటీషులు జారీ విషయం కూడ సోషల్ మీడియాలో వైరల్ కావడంతో గ్రామ ప్రజలు యంపిడిఒ చర్యలపై హర్యం్ష వ్యక్తం చేశారు.

# ప్రజా ఫిర్యాదులకు సత్వర పరిష్కారం చూపాలి

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చిన ఫిర్యాదులకు సత్వరమే పరిష్కార మార్గం చూపాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. సోమవారం నగరంలోని కొత్తపేటలో టుటౌన్ పోలీస్‌స్టేషన్ పక్కనున్న ఎస్పీ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల వినతుల రూపంలో స్వీకరించి ఫిర్యాదిదారులతో ఎస్పీ మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి మొత్తం 135 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులపై చట్టప్రకారం విచారణ జరిపి బాధితులకు న్యాయం చేసి సమస్యలు త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.



ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న ఎస్పీ విక్రాంత్ పాటిల్

# వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**గోనెగండ్ల, మేజర్‌న్యూస్:** మొంథా తుఫాన్ ముంచుకొస్తుంది. బారీ వర్షాలు కురుస్తాయి కావున ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలి గోనెగండ్ల కార్యదర్శి సతీశ్, గ్రామ సర్పంచ్ హైమావతి కోరారు. సోమవారం వారు మాట్లాడుతూ ఈశాన్య రుతుపవనాల కారణంగా భారీ వర్షాల కురియనున్నాయని వాతవరణ శాఖ ప్రకటించింది కావున రైతులు,ప్రజలు, విద్యార్థులు అప్రమత ంగా ఉండాలని కోరారు. మట్టి మిద్దెలలో రాత్రి పూట నిద్రపోవద్దని కోరారు. మూడు రోజులు పాటు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ప్రజలకు ఎమైన ఇబ్బందులు ఎదురైతే పంచాయతీ కార్యాలయం నుం సంప్రదించాలని రెవెన్యూ సిబ్బందికి సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో వీఆర్వోలు మునీర్ బాషా, నారాయణ పంచాయతీ సిబ్బంది. పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కార్యదర్శి సతీశ్

# పోలీస్ ఓపెన్ హౌస్ ఎగ్జిబిషన్

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా ఓపెన్ హౌస్ ఎగ్జిబిషన్‌ను జిల్లా ఎస్పీ సునీల్ షేరాన్ సోమవారం ప్రారంభించారు. పోలీసుల విధులు, వారు వాడే ఆయుధాలు, బాధ్యతలు, తదితర అంశాలను విద్యార్థి దశలోనే తెలుసుకోవడానికి ఓపెన్ హౌస్ కార్యక్రమం దోహదపడుతుందని ఎస్పీ అన్నారు. పోలీసులు వినియోగించే ఆయుధాలు, పరికరాలు, సాదనాలు, సాంకేతిక ఉపకరణాలతో పాటు సైబర్ క్రైం, శక్తి యాప్‌ల గురించి,పోలీస్ జాగిలం హనీ విన్యాసాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ఈనెల 21 నుంచి 31వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్‌బాబు, ఆర్ఐలు బాబు, మంజునాథ్, సురేష్‌బాబు, ఆర్ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



పోలీస్ ఓపెన్ హౌస్ ఎగ్జిబిషన్ ప్రారంభిస్తున్న ఎస్పీ సునీల్ షేరాన్

# భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు

**– యాగంటిలో భక్తుల రద్దీ**

**బనగానపల్లెరూరల్ మేజర్, న్యూస్:** పవిత్ర కార్తీక తొలి సోమవారం సందర్భంగా బనగానపల్లె మండల పరిధిలోని పలు శివాలయాల్లో భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి పూజలను నిర్వహించారు. వేకువజామునే స్నానాలు ఆచరించి ఆలయాలకు చేరుకున్నారు. ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి ఆలయం నందు భక్తుల రద్దీ కొనసాగింది. మహిళలు అధిక సంఖ్యలో ఆలయానికి చేరుకొని ధ్వజస్థంభం వద్ద కార్తీక దీపాలను వెలిగించి తమ మొక్కులు తీర్చుకున్నారు. కార్తీక మాసం అధిక సంఖ్యలో భక్తులు యాగంటి క్షేత్రాన్ని దర్శించుకునే అవకాశం ఉన్నందున కార్యనిర్వహణ అధికారి పాండు రంగారెడ్డి, యాగంటిపల్లె ఉప సర్పంచ్ బండి మౌళీశ్వర రెడ్డి ఆధ్వర్యంలో ఎటువంటి లోటు లేకుండా ఏర్పాట్లను పూర్తి చేశారు. వచ్చిన భక్తులకు చలువ పందిళ్లు వేసి మంచినీటి సౌకర్యం అందుబాటులో ఉంచారు. వచ్చిన భక్తులకు స్వామి వారి దర్శనం అయ్యేలా చర్యలు చేపట్టారు. పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి శ్రీ ఉమా మహేశ్వరులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీటితోపాటు రవ్వలకొండ, నేలమఠం, చింతమాను మఠం, రామతీర్థం ఆలయాల్లో భక్తులు పూజలు నిర్వహించారు.


కార్తీక దీపాలు వెలిగిస్తున్న మహిళలు

# మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ చర్యలు దుర్మార్గం

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేసేందుకు చర్యలు తీసుకోవడం దుర్మార్గమని వెంటనే ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి చంద్రరెడ్డి కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని గాంధీ చౌక్ సెంటర్‌లో కోటి సంతకాల సేకరణ నిర్వహించారు. ఈసందర్భంగా శిల్పా రవి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలలను పిపిపి విధానంలో ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేయడం దారుణమన్నారు. అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం 12 మెడికల్ కళాశాలల నిర్మాణాలను పూర్తి చేసి ప్రారంభించేందుకు చర్యలు తీసుకోకుండా అడ్డుకొని దుర్మార్గంగా పేదవారి పిల్లలకు వైద్య విద్య దూరం చేసేందుకు కుట్రలు పన్ని ప్రైవేటీకరణ చేసేందుకు చూస్తున్నారన్నారు. దీనిని వైసీపీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ పిపి నాగిరెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గోపవరం సాయినాథరెడ్డి, రాష్ట్ర వైసీపీ సెక్రటరీ దేశం సుధాకర్‌రెడ్డి, చైర్‌పర్సన్ మాబున్నీసా, జిల్లా ఉపాధ్యక్షుడు దాల్‌మిల్ అమీర్, తదితరులు పాల్గొన్నారు.



# హర హర మహదేవ శంభోశంకర

**భక్తులతో పోటెత్తిన బ్రహ్మగుండం పుణ్యక్షేత్రం**

**స్వామి వారికి తెల్లవారుజామున నుండి అభిషేకాలు**

**వెల్దుర్తి,వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని కొలం బావి దగ్గర ఉన్న శ్రీ సిద్దేశ్వరస్వామి, శ్రీరాజ రాజేశ్వర స్వామి, శ్రీ కాశీవిశ్వేశ్వరస్వామి, పట్టణానికి మూడు కిలోమీటర్ల దూరంలో వెలసిన శ్రీకామేశ్వరిసహిత బ్రహ్మగుండం పుణ్యక్షేత్రానికి భక్తులు సోమవారం తెల్లవారుజామున నుండే శివాలయాలకు పోటెత్తారు. హర హర మహదేవ్ శంభోశంకర అంటూ భక్తులు శివనామస్మరణతో కోనేటిలో స్నానమాచరించి ముందుగా ధ్వజస్తంభం మొక్కి మొదటి పూజగా వినాయకుడి పూజ చేసి అనంతరం బ్రహ్మగుండేశ్వర స్వామికి అభిషేకాలు నిర్వహించారు. ఆలయంలోనే కొలువైన శ్రీకామేశ్వరిదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం ధ్వజ స్తంభాల ముందు మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి కార్తీక దీపాలను వెలిగించారు.


బ్రహ్మగుండంలో స్వామి వారికి అభిషేకాలు చేస్తున్న భక్తులు

**కార్తీక సోమవారం విశిష్టత :** భోలా శంకరుడైన పరమేశ్వరుడికి సోమవారం అత్యంత ప్రీతికరమైన కార్తీక సోమవారం అంటే శివుడికి మహాఇష్టం. సోమవారం రోజున ఉపవాసం ఉండి, శివకేశవులను పూజించడం వల్ల పాపాలు తొలగిపోయి మోక్షం లభిస్తుందని భక్తుల విశ్వాసం. ఇక ఈ కార్తీక మాసంలో చేసే దానాలకు కూడా విశేషమైన ప్రాముఖ్యత సంతరించుకుంది. కార్తీక సోమవారం విశిష్టత అంటే శివాలయాలు శివ భక్తులతో శివనాస్మరణంతో మారు మ్రోగుతాయి. హింధువులు పూజించే పరమశివుడిని, విష్ణమూర్తిని ఈ ఇద్దరిని ఆరాధించే పవిత్రమైన నెల కార్తీకమాసం. అంత విశిష్టమైనదే కార్తీక మాసం. ఈ రోజు తెల్లవారుజామున నిద్రలేచి చన్నీటి స్నానం చేసి దీపాలు వెలిగిస్తారు. నిత్యపూజ చేసిన తరువాత కార్తీక పురాణం పఠిస్తారు. కార్తీక సోమవారం రోజున నది స్నానం చేయడం, దీపదానం ఆచరించడం విశేషమైన ఫలితాలను కలిగిస్తుందని పండితులు చెబుతుంటారు. మహిళలు భక్తిశ్రద్దలతో శివుడిని పూజిస్తే మాంగళ్యభాగ్యం కలుగుతుందంటారు. అలాగే పరమశివుడిని బిల్వం దళాలతో పూజించడం వల్ల మనోభిష్టం నెరవేరుతుందని విశ్వాసం. సోమవారం రోజున హర హర మహదేవ శంభోశంకర అంటూ పరమేశ్వరుడిని నామస్మరణం చేస్తూ భక్తులు శివాలయాలను సందర్శిస్తుంటారు.

# నదిని తలపిస్తున్న ఆదోని పట్టణం

- మొంథా తుఫాన్ ఎఫెక్ట్.. కాలనీలు జలమయం
- ఆదోని పట్టణం మునిగినా పట్టించుకునేవారే లేరా?


శ్రీనివాస్ భవన్ రోడ్డులో ఉధృతంగా ప్రవహిస్తున్న వరద నీరు

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** "గలగల పారుతున్న గోదారిలా జలజల జారుతుంటె కన్నీరలా" అని ఓ సినీ కవి రాసిన గీతంలా ఉంది ప్రస్తుతం ఆదోని పట్టణం పరిస్థితి. మొంథా తుఫాన్ ఎఫెక్ట్ తో ఆదోని పట్టణంలో మరోసారి వాన దంచికొట్టింది. సోమవారం సాయంత్రం నుంచి పలు ప్రాంతాల్లో కుండపోత వర్షం కురిసింది. అరగంటలోనే పట్టణంలోని రోడ్లన్నీ జలమయమయ్యాయి. దీంతో ఆదోని పట్టణ ప్రధాన రహదారులు గల గల పారే గోదారిలా కనిపించింది.ఎటు చూసినా నీళ్లే..సిరుగుంప రోడ్డు, రాయనగర్, ఆదోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి రోడ్డు, ప్రభుత్వ రైతు బజార్, శ్రీనివాస్ భవన్ సర్కిల్, విశ్వహిందూ పరిషత్, బీఎన్ టాకీస్ రోడ్డు, మున్సిపల్ మెయిన్ రోడ్డు, ఆర్టీసీ బస్టాండ్ రోడ్డు, కౌడల్ పేట్, తిరుమల నగర్ తదితర రోడ్లన్నీ కాలువలను తలపిస్తున్నాయి. పలు కాలనీలలోని ఇళ్లల్లోకి నీరుకూడా చేరింది.డ్రైనేజీలు పొంగిపొర్లడంతో ఆయా ప్రాంతాలన్నీ జలమయం అయ్యాయి. ముఖ్యంగా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి రోడ్డు నుంచి శ్రీనివాస్ భవన్ మున్సిపల్ మెయిన్ రోడ్డు వెళ్లే రహదారిపై నీరు ఉధృతంగా చేరడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. అప్పటికప్పుడు మున్సిపాలిటీ శానిటరీ సిబ్బంది వచ్చి పూడుకున్న డ్రైనేజీలను కొంత వరకు క్లియర్ చేసినా కూడా ఫలితం లేకుండా పోయింది. అయితే వరద నీటితో ట్రాఫిక్ జామ్ కావడంతో పలు చోట్ల వాహనాలు మొరాయించి నిలిచిపోయాయి.భూ ఆక్రమణలు, అస్తవ్యస్తంగా తయారైన డ్రైనేజీ వ్యవస్థ, ప్రజా ప్రతినిధుల అలసత్వం, నిద్రావస్థలో ఉన్న అధికార యంత్రాంగం వెరసి ఆదోని పట్టణ ప్రస్తుత దుస్థితికి ప్రధాన కారణాలని ప్రజలు మండిపడుతున్నారు. ఈ ఏడాది కురిసిన భారీ వర్షాలకు ఒకపక్క ఆదోని పట్టణం మునిగిపోతున్నా పాలకులు మాత్రం చూస్తుండి పోతున్నారని విమర్శిస్తున్నారు. ప్రభుత్వాలు మారినా.. పాలకులు మారినా ఆదోని పట్టణ దుస్థితిని మాత్రం ఎవ్వరూ మార్చలేకపోతున్నారని స్థానిక ప్రజానీకం భావిస్తోంది.

# ఆదోని టుటౌన్ సిఐపై చర్యలు తీసుకోవాలి

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** ఆదోని టుటౌన్ సిఐపై చర్యలు తీసుకోవాలని కర్నూలు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పి హరినాథ్ చౌదరి, బివిఎస్ రవికాంత్ ప్రసాద్, రావిగువేరా, మోహన్ బాబు, సుబ్బయ్య, రాజేష్ బాబులు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఆదోని న్యాయవాదులతో కలిసి జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్‌కు వినతిపత్రం అందచేశారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో న్యాయవాదులపై రోజురోజుకు దాడులు పెరిగిపోతున్నాయన్నారు. ప్రభుత్వం న్యాయవాదులకు ప్రత్యేక చట్టం తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆదోని న్యాయవాదులు, న్యాయవాదులు వెంకటేశ్వర్లు, రవికాంత్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్యవిద్య,యువత హక్కు .. పిపిపి విధానాలపై పోరాదాం

★కోటి సంతకాల సేకరణంలో జగనన్న ఆశయం సాధిద్దాం

★విద్యా, వైద్యం అనే నినాదంతో నాడు జగనన్న పాలన

★కూటమి పాలకులతో రాష్ట్రానికి గ్రహపాటు

★" రచ్చబండ " కార్యక్రమంలో బుట్టా, ఎర్రకోట

**నందవరం, మేజర్‌న్యూస్ :** ఉచితంగా ప్రభుత్వాలు అందించే వైద్య విద్య పేదల విద్యార్థులకు ఓ హక్కు.. అలాంటి హక్కలను కాలరాస్తున్న కూటమి పాలనపై వారు అమలు పరుస్తున్న పిపిపి విధానాలపై ఉద్యమిద్దాం.. నాడు జగనన్న పాలనలో సాదించిన వైద్యకళాశాలలు ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెల్లకుండా కాపాడుకునేందకు ఎంతకైనా పోరాడదాం అంటూ ఎమ్మిగనూరు వైకాపా కన్వినర్ బుట్టారేణుక, కర్నూలు పార్లమెంట్ రాష్ట్ర వైకాపా కార్యదర్శి ఎర్రకోట జగన్మోహన్‌రెడ్డి లు పిలుపునిచ్చారు. సోమవారం నందవరం మండలలోని గురుజాల, రాయచోటి గ్రామాల్లో ప్రభుత్వ వైద్యశాలలు పిపిపి విధానాల్లోకి తీసుకేళ్లున్న కూటమి ప్రభుత్వానికి కనువిప్పు కలిగేలా జగనన్న పిలుపు మేరకు కోటి సంతకాల సేకరణలో భాగంగా రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబునాయుడుకు పేదలు అంటేనే గిట్టదన్నారు. కార్పోరేట్ సంస్థలు బాగు చెయ్యడం తాను లాభాపేక్ష చూసుకోవడం మాత్రమే తెలిసిన నాయకుడు పాలనలో రాష్ట్రంలో కొనసాగిస్తున్నారని ఆరోపించారు. జగనన్న పాలనలో పేదలకు విద్య, వైద్యం అందించే మహోత్తర కార్యక్రమాలు చేపడితే నేడు విద్యకు, వైద్యానికి పేదలను దూరంచేసి ఇటు కుటుంబాలు బాగుపడకుండా చేపట్టే కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నారని విమర్శించారు. సూపర్ సిక్స్ అంటూ.. సూపర్ హిట్ అంటూ గొప్పలు చెబుకుంటున్న కూటమి నేతలు రాష్ట్రంలోని మహిళలకు కుచ్చుటోపి పెట్టారని దుయ్యబట్టారు. అధిక వానలకు రైతలు ఉల్లి, టమోట, పత్తి, వరి పంటలు దెబ్బతింటున్నా రైతులకు మేలు చేసే ఆలోచనలు కూడా చెయ్యడంలేని ద్వజమెత్తారు. చంద్రబాబు పాలనలో రైతులను ఏనాడు బాగు చేసిన దాఖలాలు లేవన్నారు. జగనన్న రైతులకు బరోసానిస్తూ పంటనష్టానికి పరిహారం అందించిన విషయం ఈ సందర్భంగా గుర్తుచేశారు. 2024 ఎన్నికల హామీలో రుణమాఫి చెయ్యకుండా రైతన్నను ముంచిన వారికి రైతులపై చిత్తశుద్ధి ఎక్కడుందని ప్రశ్నించారు. ప్రజ్వులం మన రాష్ట్రంలో యువత ముందున్న ప్రధాన కర్తవ్యం జగనన్న ఆశయ సాదనలో కూటమి పాలకుల చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడి మనకున్న హక్కులను సాదించుకోవడం అన్నారు. జగనన్నకు అండగా వైకాపా నేతలు, కార్యకర్తలు అండగా నిలిచి నేటితరం యువతతో పాటు భావితరాల విద్యార్థులకు జరుగుతున్న అన్యాయాలపై ఎంతవరకైనా పోరాడుతూ ప్రజల్లో చైతన్యం తీసుకురావాల్సిన బాద్యత మనపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బుట్టా నీలకంతప్ప, మురారిరెడ్డి, ఎర్రకోట రాజీవ్‌రెడ్డి, శివారెడ్డిగౌడు, కెఆర్ లక్ష్మికాంతరెడ్డి, గడ్డం నారాయణ రెడ్డి, విరుపాక్షిరెడ్డి, కెఆర్ రామకోటిరెడ్డి, అతావుల్లా, ప్రభాకర్, రమేష్, లింగమూర్తి, ప్రతాప్ రాజేష్, బుగిడి ఈరన్న, సోమశంకర్‌రెడ్డి, నరసింహారెడ్డి, సోమన్న, రమేష్‌గౌడు, తదితరులు పాల్గొన్నారు.


రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్న బుట్టా, ఎర్రకోటలు

సూర్య

మంగళవారం| 28 అక్టోబరు 2025

డియస్సీ
గ్రూప్-1, గ్రూప్-2
జె.ఎల్.,

# జాగ్రఫీ





## భారతదేశం - నదులు

| వ.నెం. | ప్రాజెక్టు | నది | రాష్ట్రం | ప్రాముఖ్యత |
|---|---|---|---|---|
| 1. | తెహ్రి డ్యాం | భగీరథి నది | ఉత్తరాఖండ్ | భారత్‌లో ఎత్తైన డ్యాం (260.5 మీ.) |
| 2. | బాక్రా నంగల్ | సట్లేజ్ నది | హిమాచల్ ప్రదేశ్ | భారత్‌లో 2వ ఎత్తైన డ్యాం (226 మీ.) |
| 3. | హీరాకుడ్ డ్యాం | మహానది | ఒడిస్సా | ప్రపంచంలోనే పొడవైన డ్యాం (4.8 కి.మీ) |
| 4. | నాగార్జున సాగర్ | కృష్ణానది | నల్గొండ (తెలంగాణ) | ప్రపంచంలోనే ఎత్తైన రాతి ప్రాజెక్ట్ (125 మీ.) |
| 5. | సర్దార్ సరోవర్ డ్యాం | నర్మదా నది | గుజరాత్ | ప్రపంచంలోనే ఎత్తైన విగ్రహం (సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం 182 మీ.) |
| 6. | కోసి ప్రాజెక్ట్ | కోసి నది | బీహార్-నేపాల్ | అంతర్జాతీయ బహుళార్ధసాధక పథకం |
| 7. | బాబ్లీ ప్రాజెక్ట్ | గోదావరి నది | మహారాష్ట్ర | తెలంగాణా-మహారాష్ట్రలకు వివాదాస్పదమైనది |
| 8. | ఆల్మట్టి ప్రాజెక్ట్ | కృష్ణానది | కర్ణాటక | ఆంధ్ర-కర్ణాటక రాష్ట్రాలకు వివాదాస్పదమైనది |
| 9. | గంగాపూర్ డ్యాం | గోదావరి నది | మహారాష్ట్ర | గోదావరి నదిపై తొలి డ్యాం -1965 |
| 10. | ముళ్ళపెరియార్‌డ్యాం | ముళ్ళయార్ & పెరియార్ | కేరళ | తమిళనాడు-కేరళ రాష్ట్రాల మధ్య వివాదాస్పదమైనది. |
| 11. | ఇందిరా కాలువ | బియాస్ & సట్లేజ్ | రాజస్థాన్ | భారత్‌లో పొడవైన కాలువ -649 కి.మీ. |

### భారతదేశంలో ముఖ్యమైన ప్రాజెక్టులు

| వ.నెం. | ప్రాజెక్టులు | నది | రాష్ట్రాలు |
|---|---|---|---|
| 1. | నాఫ్తా జాక్రి | సట్లేజ్ | హిమాచల్ ప్రదేశ్ |
| 2. | సలాల్ | చీనాబ్ | జమ్ము-కాశ్మీర్ (జలవిద్యుత్) |
| 3. | దుల్ హస్తి | చీనాబ్ | జమ్ము-కాశ్మీర్ (జలవిద్యుత్) |
| 4. | బాగ్లీహార్ | చీనాబ్ | జమ్ము-కాశ్మీర్ (జలవిద్యుత్) |
| 5. | మెట్టూర్ | కావేరి | తమిళనాడు |
| 6. | కుందా ప్రాజెక్ట్ | కుందానది | తమిళనాడు |
| 7. | ఘటప్రభ | ఘటప్రభ | కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ |
| 8. | మలప్రభ | మలప్రభనది | కర్ణాటక |
| 9. | కబిని | కబిని నది | కర్ణాటక |
| 10. | కృష్ణరాజ్ సాగర్ | కావేరి | కర్ణాటక |
| 11. | తుంగభద్ర | తుంగభద్రనది | కర్ణాటక (బళ్ళారి) |
| 12. | బియాస్ | బియాస్ | పంజాబ్, హర్యానా, రాజస్థాన్ |
| 13. | దామోదర్ | దామోదర్ నది | బీహార్ |
| 14. | గండక్ | గండక్ | బీహార్ (వాల్మీకి నగర్), ఉత్తరప్రదేశ్ |
| 15. | ఉకాయ్ | తపతి | గుజరాత్ |
| 16. | కాక్రపార | తపతి | గుజరాత్ (చంబల్ నదీలోయ ప్రాజెక్ట్) |
| 17. | 1. జవహర్‌సాగర్ | చంబల్ | రాజస్థాన్ |
| | 2. గాంధీ సాగర్ | చంబల్ | మధ్యప్రదేశ్ |
| 18. | మత్తైతిల్లా | బెట్వా | మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ |
| 19. | తీన్ | రావి | పంజాబ్ |
| 20. | జయక్ వాడి | గోదావరి | మహారాష్ట్ర |
| 21. | మయురాక్షి | మయురాక్షి | పశ్చిమబెంగాల్ |
| 22. | థెయిన్ | రావి | పంజాబ్ |
| 23. | భద్ర | భద్ర | కర్ణాటక |
| 24. | బన్ సాగర్ | సోన్ నది | ఉత్తరప్రదేశ్ |
| 25. | రిహాండ్ ప్రాజెక్ట్ | రిహాండ్ నది | ఉత్తరప్రదేశ్ |
| 26. | ఫరక్కా ప్రాజెక్ట్ | గంగానది | పశ్చిమబెంగాల్ |
| 27. | తావా ప్రాజెక్ట్ | తావా నది | మధ్యప్రదేశ్ |
| 28. | కొయనా | కొయనా | మహారాష్ట్ర |
| 29. | హీరాకుడ్ | మహానది | ఒరిస్సా దేశంలో అతి పొడవైన నది లోయ ప్రాజెక్ట్ |
| 30. | దామోదర్ వ్యాలీ ప్రాజెక్ట్ | | |
| | తిలయా ఆనకట్ట | బార్కర్ | జార్ఖండ్ |
| | మైథాన్ | బార్కర్ | జార్ఖండ్ |
| | కోనార్ | కోనార్ | జార్ఖండ్ |
| | పంచట్ | దామోదర్ | పశ్చిమ బెంగాల్ |
| 31. | దంతెవాడ | దంతెవాడ | ఛత్తీస్ ఘడ్ |
| 32. | డామన్ గంగా | డామన్ గంగా | మహారాష్ట్ర |
| 33. | గుమతి | గుమతి | త్రిపుర |
| 34. | ఘేద్ | ఘేద్ | మహారాష్ట్ర |
| 35. | దిగువ భవాని | భవాని | తమిళనాడు |
| 36. | రామ్ గంగా | రామ్ గంగా | ఉత్తరప్రదేశ్ |

భారత్‌లో అత్యంత పురాతనమైన డ్యాం- కళ్ళవై డ్యామ్ - కావేరి నదిపైన - కరికాళ చోళుని కాలంలో నిర్మించారు. (క్రీ.పూర్వం 1వ శతాబ్దం నుండి క్రీ.శ. 1వ శతాబ్దం వరకు) దీనిని గ్రాండ్ ఆనకట్ట అని కూడా అంటారు.

**కాలువలు**

కేరళ : మలం పూజ, మంగళం, పంచా కాలువలు

కర్ణాటక : ప్రవర, గంగాపూర్, మూధా, నీరా, గోదావరి, తపతి, గిర్నార్ కాలువలు.

తెలంగాణ : లాల్ బహదూర్ శాస్త్రి, లక్ష్మీ, కాకతీయ, సరస్వతి, సోమనాద్రి కాలువలు.

ఒడిసా : మహానది, సంబల్పూర్, భారాఘర్, సనన్ కాలువలు.

పశ్చిమ బెంగాల్ : మయూరాక్షి, దామోదర్, మిడ్నాపూర్, కాంగ్ ఫభాతి కాలువలు.

రాజస్థాన్ : బూస్, ఘగ్గర్, పార్మతి, పిచ్చునా, భరతేపూర్, హరికేన్ కాలువలు.

గుజరాత్ : కాక్రపార, ఉకాయ్, రుద్రమాత, ఓజాత్, తామరి, పానం కాలువలు.

బీహార్ : త్రివేణి కాలువ, గండక్ కాలువలు.

కంభం చెరువు - ప్రకాశం - ఎ.పి. మంచినీరు - దీనినే గుండ్లకమ్మ చెరువు అంటారు.

నైనిటాల్ సరస్సు - ఉత్తరాఖండ్ - మంచినీరు (ఇది మూత్రపిండం / నెలవంక ఆకారంలో ఉండును.)

ఇది విరూపాక సరస్సు

సస్థం కొట్ట సరస్సు - కేరళ - మంచినీటి సరస్సు. దీనిని క్వీన్ ఆఫ్ లేక్స్ అంటారు.



**పాదం సుధాకర్**
ఫ్యాకల్టీ ,9849972622

## బ్యాంక్ ఆఫ్ బరోడాలో ఉద్యోగాలు




బ్యాంక్ ఆఫ్ బరోడా వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న మేనేజర్ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతూ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ ద్వారా మొత్తం 58 మేనేజర్ పోస్టులను భర్తీ చేస్తారు. అర్హత కలిగిన అభ్యర్థులు అక్టోబర్ 9, 2025వ తేదీలోపు ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చు.

**పోస్టుల వివరాలు ..**

చీఫ్ మేనేజర్(ఇన్వెస్టర్ రిలేషన్స్) పోస్టుల సంఖ్య: 2
మేనేజర్ (ట్రేడ్ ఫైనాన్స్ ఆపరేషన్స్) పోస్టుల సంఖ్య: 14
మేనేజర్‌ఫారెక్స్ అక్విజిషన్ రిలేషన్‌షిప్ పోస్టులసంఖ్య: 37
సీనియర్ మేనేజర్ ఫారెస్ట్ అక్విజిషన్ రిలేషన్‌షిప్ పోస్టుల సంఖ్య: 5

**అర్హతలు**

ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు సంబంధిత విభాగంలో డిగ్రీలో ఉత్తీర్ణత పొంది ఉండాలి. అలాగే సంబంధిత పనిలో అనుభవం కూడా ఉండాలి.

**వయోపరిమితి**

వయోపరిమితి 24 ఏళ్ల నుంచి 40 ఏళ్ల మధ్య ఉండాలి.

**దరఖాస్తు తేదీ**

ఈ అర్హతలున్న వారు ఆన్‌లైన్ విధానంలో అక్టోబర్ 9, 2025వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవచ్చు.

**దరఖాస్తు ఫీజు**

జనరల్, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులు రూ.850, ఎస్సీ, ఎస్టీ, పీడబ్ల్యూబీడీ, ఈఎస్‌ఎం/డీఈఎస్‌ఎం, మహిళా అభ్యర్థులు రూ.175 చొప్పున ఫీజు చెల్లించవల్సి ఉంటుంది.

**ఎంపిక విధానం**

ఆన్‌లైన్ రాత పరీక్ష, సైకోమెట్రిక్ టెస్ట్ ఆధారంగా తుది ఎంపిక ఉంటుంది.

**వేతన వివరాలు...**

ఎంపికైన వారికి నెలకు ఎంఎంజీ/ఎంస్ - 2 పోస్టులకు రూ.64,820 నుంచి రూ.93,960 వరకు, ఎంఎంజీ/ఎస్-3 పోస్టులకు రూ.85,920 నుంచి రూ.1,05,280 వరకు, ఎస్‌ఎంజీ/ఎస్-4 పోస్టులకు రూ.1,02,300 నుంచి రూ.1,20,940 వరకు జీతంగా చెల్లిస్తారు.

ఇతర వివరాలు https://bankofbaroda.bank.in/ ద్వారా తెలుసుకోవచ్చు.

# మెగా రక్తదాన శిబిరం విజయవంతం

**-రక్తదానం చేసిన పలువురికి ఆదర్శంగా నిలిచిన ఆళ్లగడ్డ డీఎస్పీ ప్రమోద్**



రక్త దానం చేస్తున్న డీఎస్పీ ప్రమోద్ తదితరులు

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా ఆళ్లగడ్డ డీఎస్పీ ప్రమోద్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం ప్రజలందరి సహకారంతో విజయవంతం అయిఒది. నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ఆదేశాలమేరకు ఆళ్లగడ్డ పట్టణంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో సోమవారం నిర్వహించిన మెగా రక్షదాన శిబిరంలో ఆళ్లగడ్డ డిఎస్పి కె.ప్రమోద్ రక్తదానం చేసి పలువురికి ఆదర్శంగా నిలిచారు. అనంతరం ఆళ్లగడ్డ పట్టణ సీఐ యుగంధర్, సబ్ డివిజన్ పరిధిలోని ఎస్సైలు, పోలీసు సిబ్బంది 27 మంది యువత, ప్రజలు -79 మంది మొత్తంగా 106 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన స్టేట్ రెడ్ క్రాస్ సొసైటీ సిబ్బందికి, ప్రజలకు ఆళ్లగడ్డ పోలీస్ సబ్ డివిజన్ సిబ్బంది అందరికీ డీయస్పీ కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించండి

**:- కమీషనర్ పి విశ్వనాథ్**



ప్రజా ఫిర్యాదులు అందుకుంటున్న అధికారులు

**కర్నూలు (కెఎంసి), మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యలను నిర్దేశిత గడువులోపు పరిష్కరించాలని, పరిష్కార స్థితిని ఎప్పటికప్పుడు అర్జీదారుడికి తెలియజేయాలని నగరపాలక కమీషనర్ పి విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక ఎస్‌బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ విభాగాలకు సంబంధించి 34అర్జీలు రాగా వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమీషనర్ తెలిపారు. కార్యక్రమంలో అదనపు కమీషనర్ ఆర్‌జివి కృష్ణ, మేనేజర్ చిన్న రాముడు, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్‌ఓలు జునైద్, స్వర్ణలత, ఇంచార్జ్ ఎస్‌ఈ శేషసాయి, ఎంఈ మనోహర్ రెడ్డి, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పసుపు సాగులో సస్యరక్షణ చర్యలుచేపట్టాలి



**పాములపాడు,మేజర్‌న్యూస్:**పసుపు సాగులో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఆత్మకూరు ఉద్యాన శాఖ అధికారిణి చందన రైతులకు సూచించారు.సోమవారం మండల పరిధిలోని భానకచర్ల గ్రామంలోపసుపు పంటను ఉద్యాన శాఖ అధికారిణి చందన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూరైతులందరు మోంథా తుఫాన్ హెచ్చరికను గమనించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా మురుగు నీటిని బయటకు పంపాలి.పసుపులో ఆకుమచ్చ తెగులు నివారణకు కార్బెండజిమ్ 1 గ్రా లేదా మాన్కోజెబ్ 2.5గ్రా. లేదా క్లోరోథలోనిల్ 2 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. దుంపలలో కుళ్ళు రోగం రాకుండా రిడోమిల్ గోల్డ్ 1 ఎమ్మెల్ ఒక లీటర్ నీటికి చొప్పున మొక్కల మొదళ్ళలో పోయాలి. ఇతర పంటలలో కూడా అధికారుల సలహాలను ఉపయోగించుకొని తగు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఈఓ కిషోర్, పతాంజలి కంపెనీ సిబ్బంది మధు, ప్రసాద్ మరియు రైతులు పాల్గొన్నారు.

# కల్తీ మద్యాన్ని నివారించడం కొరకు యాప్ ఎంతో ఉపయోగం



యాప్‌పై అవగాహన కల్పిస్తున్న టిడిపి నాయకులు, కార్యకర్తలు

**డోన్, మేజర్‌న్యూస్:** కల్తీ మద్యం తెలుసుకునే విధానం, కల్తీ మద్యం నివారించుటకు రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా యాప్‌ను తీసుకొచ్చిందని, ఈ యాప్ ద్వారా మద్యం ప్రియులు కల్తీ మద్యాన్ని కొనుగొనడానికి ఎంతో ఉపయోగం ఉంటుందని డోన్ తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు. డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ, నియోజకవర్గ యువనేత కోట్ల రాఘవేంద్రారెడ్డిల ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ నాయకులు సోమవారం పట్టణంలోని తారకరామనగర్‌లో గల బాలాజీ వైన్స్ దగ్గర మద్యం ప్రియులకు కల్తీ మద్యాన్ని కొనుగోనే యాప్‌ను వారి మొబైల్స్ నందు డౌన్‌లోడ్ చేయించి, వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఐటిఐ నందు మెగా జాబ్‌మేళా

**డోన్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ద్వారా నిర్వహించే జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని నిర్వహకులు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే మెగా జాబ్ మేళా ద్వారా అనేకమంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను కల్పించడం జరుగుతుందని, కావున ఈనెల 30వ తేది గురువారం ఉదయం 9:00 గంటలకు పట్టణంలోని ప్రభుత్వ ఐటిఐ నందు నిర్వహించే మెగా జాబ్‌మేళాను నిరుద్యోగ యువతీయువకులు సద్వినియోగం చేసుకొని ప్రఖ్యాత సంస్థలలో ఉపాధి అవకాశాలు పొందాలని కోరారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు ఒక వరం



చెక్కులను అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** నిరుపేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం లాంటిదని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ సీనియర్ నాయకుడు బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం నంద్యాలలోని ఎంపీ కార్యాలయంలో వెంకటశివా రెడ్డి, మధుసుధన్ రెడ్డి, మున్నా ఆధ్వర్యంలో బాధితులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని శివపురం గ్రామానికి చెందిన బోయ జయంతికి రూ.43,734లు, ముసలిమడుగుకు చెందిన బోయ అరుణకు రూ.1,17,000లు చెక్కులను పంపిణీ చేశారు. నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి సిఫారసుల మేరకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరైనట్లు తెలిపారు. ఈ డబ్బులను బాధితులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సిఎం రిలీఫ్ ఫండ్ ప్రజలకు ఎంతో అండగా ఉంటుందని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచు శ్రీనివాసులు, రామకృష్ణుడు, తదితరులు పాల్గొన్నారు.

# బస్సు ప్రమాద మృతులకు అశ్రునివాళి



కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న మానవత సంస్థ సభ్యులు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** కర్నూలు జిల్లా చిన్నటేకూరు వద్ద జరిగిన ఘోర బస్సు అగ్ని ప్రమాదంలో మరణించిన మృతులకు మానవతా స్వచ్ఛంధ సేవా సంస్థ ఫౌండర్ విజేయుడు అశ్రునివాళులర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు. సోమవారం బస్సు అగ్ని ప్రమాదానికి గురైన సంఘటన వద్ద కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవతా సంస్థ ఆపత్కర పరిస్థితుల్లో సహాయం అందించడానికి ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటుందన్నారు. బస్సు దుర్ఘటనలో కూడా ఫ్రీజర్ బాక్సులు, శాంతిరథాలను ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ పిలుపుమేరకు సిద్ధంగా ఉంచడం జరిగిందన్నారు. సంస్థ కన్వీనర్ మనోహర్ రెడ్డి, యానీ ప్రతాప్, స్పందన సురేష్, అపర్ణ, ప్రతాప్, మంజుల, లక్ష్మీ, సాంబ, పోలీస్ లక్ష్మీ, మాధవి లత, భవాని, సరోజ, సులోచనమ్మ,సరస్వతీ,సరోజ పాల్గొన్నారు.

# వెంటాడి-వెంటపడి ఛేదించారు

**- దొంగతనం కేసు ఛేదనలో హెడ్‌కానిస్టేబుల్, కానిస్టేబుల్ కీలకపాత్ర**

**- లక్షలు విలువచేసే ఆభరణాలు స్వాదీనం**

**- దొంగతనం కేసు చేధించడంపై గ్రామస్తులు హర్షం**



దొంగలను, బంగారంను స్వాదీనం చేసుకున్న కోసిగి పోలీసులు(ఫైల్‌ఫోటో)

**కోసిగి మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన కోసిగిలో ఈనెల 6వతేదీన జరిగిన దొంగతనం చేధించడంపై కోసిగి పోలీసులపై గ్రామస్తులు ప్రశంసలు కురిపిస్తున్నారు. కోసిగిలో దాదాపుగా 25గ్రాములు బంగారం, 20తులాల వెండితోపాటు లక్ష రూపాయల దొంగతనంకు కర్ణాటక రాష్ట్రానికి చెందిన వ్యక్తులు దొంగతతానికి పాల్పడడం జరిగింది. దాదాపుగా నాలుగులక్షలకుపైగా బంగారు ఆభరణాలు, వెండి, నగదు ఉండడంతో గ్రామంలో పెద్ద చర్చాంశనీయంగా మారింది. దీనితో సిఐ మంజునాథ్, యస్ఐ హనుమంతరెడ్డి ఆద్వర్యంలో జిల్లా యస్పి ఆదేశాల మేరకు ప్రత్యేక పోలీస్‌టీంను ఏర్పాటుచేసి ధర్యాప్తు చేయడం జరిగింది. 6వతేదీన రాత్రి కర్ణాటకకు చెందిన అంజినయ్య, పరుశురాం అనే ఇద్దరు వ్యక్తులు కలిసి ఉరుకుంద రోడ్డుకు ఉన్న జొల్ల లీలావతి ఇంటిలోకి చొరబడి దొంగతనానికి పాల్పడడం జరిగింది. అయితే కేసు నమోదు చేసుకొని పోలీసులు జుమ్మలదిన్నె, ఉరుకుంద గ్రామాల మీదుగా వెళ్ళి ఎరిగేరి, పెద్దతుంబళంతోపాటు మేకడోణ గ్రామం కాలువ మీదుగా దొంగలు వెళ్ళినట్లు పోలీసులు గుర్తించి వారివెంట పడడం జరిగింది. ముఖ్యంగా సిసి కెమెరాలను ఆధారంగా చేసుకొని ఆంధ్ర నుండి లక్ష్మారి, మాధవరం గ్రామాల మీదుగా కర్ణాటక వైపు స్కూటర్ పై వెళ్ళినట్లు ఆధారాలు దొరకడంతో హెడ్‌కానిస్టేబుల్ నజీర్, కానిస్టేబుళ్ళు శ్రీనివాసులు, ప్రతాప్‌తోపాటు మరోకానిస్టేబుల్ రాయచూరుకు వెళ్ళి విచారణ చేపట్టడం జరిగింది. 6వ తేదీనుండి ఇలా 26వతేదీవరకు ధర్యాప్తు చేయగా రాయచూరుకు చెందినవారేనని గుర్తించి వారిని అదపులోకి తీసుకొని విచారణ చేపట్టడం జరిగింది. అయితే దాదాపుగా 10గ్రాముల 2బంగారు కటాణాలు, ఒకజత 10గ్రాముల టికామణులు, ఒకజత 5గ్రాముల కమ్మలు మొత్తం 25గ్రాముల బంగారం, దానితోపాటు 20తులాల వెండి కడియాలతోపాటు 6300రూపాయల నగదును స్వాదీనం చేసుకొని అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించడం జరిగింది. ఈ దొంగతనంకేసు చేధనలో ముఖ్యంగా సిఐ మంజునాథ్, యస్ఐ హనుమంతరెడ్డి సహకారంతో హెడ్‌కానిస్టేబుల్ నజీర్, కానిస్టేబుళ్ళు, శ్రీనివాసులు, ప్రతాప్ కీలకపాత్ర వహించనట్లు సమాచారం. దీనితో వారిని జిల్లా యస్పితోపాటు సిఐ, యస్ఐ కూడా అభినందించడం జరిగింది. ఏదిఏమైనప్పటికీ కోసిగి పోలీసులు వేటాడి, వెంటపడి దొంగతనం కేసును చేధించడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తంచేశారు.

# పరమశివుడికి మాజీ ఎమ్మెల్యే అభిషేకం..

**పత్తికొండ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ, కుటుంబ సభ్యులు**



**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని చెరుకులపాడు గ్రామంలోని శివాలయంలో కార్తీకమాసం తొలి సోమవారం సందర్భంగా పత్తికొండ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ, కుటుంబ సభ్యులతో కలిసి చెరుకులపాడు గ్రామంలోని శివాలయంలో భక్తిపూర్వకంగా శివలింగానికి అభిషేకం నిర్వహించి, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కంగాటి శ్రీదేవమ్మ మాట్లాడుతూ కార్తీకమాసంలో వచ్చే సోమవారం శివుడికి అత్యంత ప్రీతికరమైన రోజు అని, ఆ రోజున శివారధన చేసినా, శివనామస్మరణం పలికినా, శివుడికి అభిషేకం చేసినా విశైషమైన ఫలితాలు కలుగుతాయని భక్తుల నమ్మకమని, అందువలనే ఆ భగవంతుడ్ని స్మరించుకుంటూ చేసే ప్రతి పూజ మనస్సుకు శాంతి కలగాలని, ప్రజలను చల్లగా చూడాలని దేవుడిని ప్రార్థించానన్నారు.

# తుఫాన్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**– టీడీపీ ఇంఛార్జీ రాఘవేంద్రరెడ్డి**

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** మెంత తుఫాన్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని టీడీపీ ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి పేర్కొన్నారు. మంత్రాలయం మండల పరిధిలోని మాధవరం టీడీపీ కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడుతూ, మెంత తుఫాన్ ప్రభావం కారణంగా వర్షాలు, గాలులు ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కర్నూలు జిల్లా ఆరేంజ్ జోన్‌లో ఉన్నప్పటికీ అవసరమైతే మాత్రమే బయటకు వెళ్లాలని తగు జాగ్రత్తలను పాటించాలన్నారు. గ్రామాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అవసరమైన సహాయం అందించడానికి కృషి చేస్తామన్నారు.

# ప్రజాభిప్రాయ సేకరణలో మెరుగైన శాతాన్ని సాధించాలి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై ప్రజల నుంచి సేకరించే అభిప్రాయాల ప్రక్రియలో నంద్యాల జిల్లా రాష్ట్రస్థాయిలో మెరుగైన ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజాభిప్రాయ సేకరణపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగాకలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలైన రెవెన్యూ, సర్వే, గృహ నిర్మాణం, పారిశుధ్యం, విద్యుత్ సరఫరా, పెన్షన్ పంపిణీ, తదితర విభాగాల్లో ప్రజాభిప్రాయ సేకరణలో అసంతృప్తికర స్పందనలు రాష్ట్రస్థాయిలో నమోదైన నేపథ్యంలో అధికారులు సమన్వయంతో సరిదిద్దే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని 13 సచివాలయాలు ప్రజాభిప్రాయ సేకరణలో దిగువ స్థానంలో ఉన్నాయని ఇది సిబ్బంది పనితీరు అసంతృప్తికరంగా ఉన్నట్లు స్పష్టం అవుతోందన్నారు. డోన్, బేతంచెర్ల, ఆత్మకూరు మున్సిపాలిటీల్లో పారిశుధ్య కార్యక్రమాలు సరిగ్గా లేవని వెల్లడైనట్లు తెలిపారు. ప్రజాభిప్రాయ సేకరణలో జిల్లాను రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలపడానికి అధికారులు కృషి చేయాలన్నారు.జేసీ కార్తీక్, డీఆర్వో రామునాయక్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



అధికారులతో కలెక్టర్ సమీక్ష చేస్తున్న దృశ్యం

**భారీ వర్షాలకు జిల్లావాసులు అప్రమత్తంగా ఉండాలి :** మొంథా తుఫాను ప్రభావంతో వచ్చే మూడు రోజుల పాటు జిల్లాలో భారీ వర్షాలు కురిసే అకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి తెలిపారు. పిజిఆర్ఎస్ హాలులో తుఫాన్ ప్రభావ భద్రతా చర్యలపై కలెక్టర్ అధికారులతో సమీక్షించారు. ఈసమావేశంలో జేసీ కార్తీక్, డీఆర్వో రామునాయక్, డిప్యూటీ కలెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొంథా తుఫాను కాకినాడ-విశాఖ మధ్య తీరం దాటుతుందని దానిప్రభావం రాష్ట్రంలోని పలు జిల్లాలతో పాటు నంద్యాల జిల్లాపైనా ఉండే అవకాశం ఉందన్నారు. తుఫాను ప్రభావం నేపథ్యంలో జిల్లాలోని రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇప్పటికే జిల్లాలో 30శాతం మొక్కజొన్న కోత జరగగా, అధిక తేమ కారణంగా పంటలకు తక్కువ ధరలు పడే అవకాశం ఉందని వ్యాపారులు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే పంటలను కొనుగోలు చేయాలని సూచించారు. ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు మాత్రమే అందేలా చర్యలు చేపట్టాలని అన్ని సమ్మర్ స్టోరేజి ట్యాంకుల్లో క్లోరినేషన్ తప్పనిసరిగా చేయాలన్నారు. రైతులు ఈ క్రాప్ బుకింగ్ తప్పనిసరిగా చేసుకోవాలన్నారు.

# మహానంది క్షేత్రంలో భక్తులు కష్టాలు

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది క్షేత్రానికి దైవ దర్శనం నిమిత్తం వచ్చిన భక్తులకు ప్రయాణ కష్టాలు తప్పలేదు. సోమవారం పలు ప్రాంతాల నుంచి క్షేత్రానికి వేలాదిగా తరలి వచ్చిన భక్తులకు ప్రయాణానికి బస్సులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కావడంతో అధిక సంఖ్యలో మహిళలు తరలి వచ్చారు. బస్సులు లేక అరకొర వస్తున్న బస్సులను ఎక్కుతూ వారు పడిన కష్టాలు వర్ణనాతీతమని ఆర్టీసీ అధికారులపై ప్రయాణీకులు తమదైన శైలిలో విమర్శలు గుప్పించారు. కార్తీక మాసం అంటే శైవ క్షేత్రాలకు ప్రత్యేకమని తెలిసినా సరైన రవాణా సౌకర్యం కల్పించకపోవడంపై భక్తులు తమదైన శైలిలో విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా రద్దీ, ప్రత్యేక రోజుల్లో శైవ క్షేత్రాలకు సరైన బస్సు సౌకర్యాలను కల్పించాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే మహానంది క్షేత్ర ప్రాంగణంలో బస్సు షెల్టర్ లేకపోవడం విడ్డూరమని, ఇంతటి శైవ క్షేత్రంలో ఒక బస్సు షెల్టర్‌ను నిర్మించాలని భక్తులు కోరుతున్నారు.



బస్సు ఎక్కేందుకు అవస్థలు పడుతున్న ప్రయాణీకులు

# డిఎన్ఏలో కీలకంగా మారిన దంతాలు

**సూర్య ప్రతినిధి, కర్నూలు :** కర్నూలు సమీపంలోని జాతీయ రహదారి 44పై జరిగిన బస్సు అగ్నిప్రమాద ఘటనలో మరణించిన వారి బంధువులు ఎవరో గుర్తించి మృతదేహాలను అప్పగించడానికి నిర్వహించిన డిఎన్ఏ పరీక్షల్లో మరణించిన వారి దంతాలు కీలకంగా వ్యవహరించినట్లు తెలుస్తోంది. అగ్ని ప్రమాదం కారణంగా ఆయా శవాలు గుర్తు పట్టడానికి వీలులేకుండా ఉన్నాయని అలాగే శరీరంలో రక్తం అనేదే లేకుండా అగ్నికి ఆహుతి కావడంతో డిఎన్ఏ పరీక్షల్లో దంతాల నుంచి కణాలను సేకరించి పరీక్షకు పంపినట్లు తెలుస్తోంది.సాధారణంగా ఏదైనా ప్రమాదం కానీ, ఆత్మహత్య లాంటి ఘటనల్లో మృతదేహాలు గుర్తుపట్టని విధంగా ఉంటే పోస్టుమార్టంలో ఆయా శవాలలోని శరీరం లోపల ఉండే ఎముకలు, కాలేయం, ఊపిరితిత్తుల నుండి నమూనాలను సేకరించి డిఎన్ఏ పరీక్షకు పంపుతారనివైద్య వర్గాల ద్వారా తెలుస్తోంది. అయితే బస్సు ప్రమాద ఘటనలో శరీరాలు పూర్తిగా అగ్నికి ఆహుతి కావడంతో ఎంతటి వేడినైనా తట్టుకుని నిలబడే శక్తి ఉన్న దంతాల నుండి నమూనాలను సేకరించి పంపారు. దంతాలు లేకపోయి ఉంటే డిఎన్ఏ పరీక్షలకు ఇబ్బందులు ఎదురయ్యేవని వైద్య వర్గాలు పేర్కొంటున్నాయి. అలాంటి పరిస్థితుల్లో మరింత లోతుగా పోస్టుమార్టం నిర్వహించి డిఎన్ఏ పరీక్షకు అవసరమయ్యే కణాలను సేకరించే పరిస్థితులు ఏర్పడేవని వారంటున్నారు. అయితే మృతుల్లో అందరికి దంతాలు ఉన్న కారణంగా డిఎన్ఏ పరీక్షల కోసం నమూనాలను సేకరించి పంపడం సులభమైందని, వేగవంతంగా పరీక్షలు నిర్వహించి ఏ మృతదేహం ఎవరిది అన్నది గుర్తించి వారి బంధువులకు వేగంగా అప్పగించడానికి అవకాశం లభించిందని స్పష్టం చేస్తున్నారు.

# పోలీసు ఆయుధాల ప్రదర్శనను పరిశీలించిన ఎస్పీ


ఆయుధాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న జిల్లా ఎస్పీ

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** పోలీసులు నిత్యం వినియోగించే ఆయుధాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఓపెన్ హౌస్ ఆయుధాల ప్రదర్శనను జిల్లా ఎస్పీ విక్రాంత్‌పాటిల్ పరిశీలించారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాల భాగంగా ప్రతి ఏటా అమరవీరుల పోలీసులను స్మరించుకుంటూ నిర్వహించే ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని సోమవారం పెరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ఓపెన్ హౌస్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసులు నిత్యం ఉపయోగించే ఆయుధాలపై విద్యార్థులకు అవగాహన, పోలీస్ విధుల్లో ఉపయోగించే ఆయుధాలు, సాధనాల పట్ల విద్యార్థి దశ నుండే అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రజల్లో పోలీసు వ్యవస్థ పట్ల విశ్వాసం పెంపొందించడం, పోలీసులు కష్టసాధ్యమైన విధులను వివరించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. పోలీసులు ఉపయోగించే ఆయుధాలను నేరుగా చూసే అవకాశం విద్యార్థులకు కల్పించామన్నారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషన్ ఎస్పీ కృష్ణమోహన్, ఆర్ఐలు పోతురాజు, జావేద్, నారాయణ, ఆర్ఎస్ఐలు, పోలీసు సిబ్బంది, మాంటిస్సోరీ, శ్రీలక్ష్మి, శ్రీ చైతన్య విద్యార్థులు పాల్గొన్నారు.

# తుఫాను పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండండి

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** మొంథా తుఫాను నేపథ్యంలో తీరప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి తెలిపారు. తుఫాను ప్రభావంతో భారీ వర్షాలు బలమైన ఈదురు గాలలు వీచే అవకాశం ఉన్న నేపథ్యంలో ఆర్. అండ్.బి శాఖ అధికారులు ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా బలహీనంగా ఉన్న రోడ్లకు గండ్లు పడటం కోతకు గురికావడం వంటి అంశాలపై అధికారులు


మంత్రి బి.సి (ఫైల్ ఫోటో)

దృష్టి పెట్టడంతోపాటు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. వాగులు, వంకలు పొంగి పోర్లే ప్రమాదం పొంచి ఉన్న క్రమంలో అటువంటి రహదారులు వంతెనెలపై ప్రజలను అప్రమత్తం చేసేందుకు హెచ్చరికల బోర్డులు పెట్టాలన్నారు. బలహీనంగా ఉన్న కల్వర్టులు , వెంతెనలు కోతకు గురయ్యే అవకాశం ఉన్నందున ముందుగానే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలన్నారు.గాలి వానతో రహదారులపై విద్యుత్ స్థంభాలు చెట్లు పడిపోవడం ద్వార రాకపోకలకు అంతరాయం కలగకుండా వెనువెంటనే వాటిని తొలగించేందుకు ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని తెలిపారు. లోతట్టు తీరప్రాంత ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలన్నారు. తుఫాన్‌లు తీరం దాటే సమయంలో భారీ వర్షపాతం నమోదు కావడం తీవ్ర గాలులు వీచే పరిస్థితులకు ఆస్కారం ఉందని తెలిపారు. ఎటువంటి ప్రాణహాని, ఆస్థి నష్టం జరగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. రాబోయే 48 గంటలపాటు అధికార యంత్రాంగం క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేసి అప్రమత్తంగా వ్యవహరించాలని మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి తెలిపారు.

# ఉచితాలు కాదు.. అభివృద్ధి కావాలి

**-రోడ్లను అభివృద్ధి చేయాలని కంబదహాల్ గ్రామస్తులు నిరసన బాట..**

**-గ్రామంలో మడుగులు మారిన ఆర్‌అండ్బి రోడ్డు -ఉచితాలు అభివృద్ధి శాపాలు..**

**-వాహనాలను నిర్బంధించిన కంబదహాల్ గ్రామస్తులు..**

**సి.బెలగల్ మేజర్ న్యూస్ :** సి.బెలగల్ మండల పరిధిలోని కంబదహాల్‌లో సోమవారం రోడ్లను అభివృద్ధి చేయాలని గ్రామస్తులు వాహనలను నిర్బంధించారు.అందులో భాగంగా స్కూల్ బస్సులు,ఆర్టీసీ బస్సులు,ఇసుక టిప్పర్లలను నిలిపి వేసి నిరశన తెలియజేశారు. మండలానికి గ్రహణం పట్టింది అభివృద్ధికి ఆమడ దూరంలో అడుగడుగునా వివక్షతకు గురౌవుతున్న మండలంగా నేడు వీరజిల్లుతుంది. దశాబ్దాలు గడుస్తున్నా మండలంలో రోడ్ల అభివృద్ధి లేక మండలం నుంచి గ్రామాలకు కనెక్టివిటీ లేక అభివృద్ధికి ఆమడదూరంలోనిలిచినాయి.రోడ్ల అభివృద్ధి లేనప్పుడు గ్రామాల అభివృద్ధి ఎలా జరుగుతుందని ప్రభుత్వాన్నికి ప్రజలు విమర్శలు సంధిస్తున్నారు.30 ఏళ్లుగా మండలంలో రోడ్ల అభివృద్ధికి నోచుకోవడం లేదంటే ప్రభుత్వాలకు ఓట్లేసి గెలిపించిన ప్రజలది తప్ప.? ప్రజల ఓట్ల ద్వారా గద్దెనెక్కిన తర్వాత ప్రజల అభివృద్ధి మరిచిన ప్రభుత్వాలది తప్ప.?లేక మండలంలోప్రతినిత్యం వహించి మండలాన్ని అభివృద్ధి చేయలేని నాయకులది తప్ప అని ప్రజలు విమర్శనస్త్రాలు గుర్తిస్తు న్నారు.పోలకల్ నుండి కంబదహాల్ వరకు మండల కేంద్రం నుండి గ్రామాల వరకు రోడ్డు కనెక్టివిటీలేక సకాలంలోవిద్యా, వైద్యం అందక, సరైన వసతులు అవకాశాలు లేక,గ్రామాలు ఆమడదూరంలోవున్నాయి. పేరు గొప్ప.. ఊరు దిబ్బ అనట్టుంది ప్రభుత్వాల తీరు. ఇప్పటికైనా ప్రభుత్వ వ్యవస్థలు వాస్తవంలో పనిచేయాలని, ప్రభుత్వాల మెపుకో సమో..నాయకుల అనుగ్రహం కోసమో లేనిది ఉన్నట్టు చూపించి ప్రజాఅందాల్సిన ప్రాథ మిక హక్కు లు, అభివృద్ధి హరించి తున్నాయి. ఇప్పటికైనా రోడ్డు వ్యవస్థలను అభివృద్ధి చేసి గ్రామాల అభివృద్ధికి జీవం పోయాలని ప్రజలు ప్రభుత్వా అధికారులను, ప్రభుత్వా నాయకులను కోరుతున్నారు.


కంబదహాల్ లో రోడ్డు నిర్మాణం చేపట్టాలని వాహనాలను నిర్బంధించిన గ్రామస్తులు


భారీగా నిలిచిపోయిన వాహనాలు

# హంద్రీకి నీటి విడుదల నిలిపివేత

**- నిండుకుండలా జీడీపీ**

**గోనెగండ్ల, మేజర్‌న్యూస్:** గాజులదిన్నె ప్రాజెక్టు నుంచి హంద్రీనదికి నీటి విడుదలను ఇరిగేషన్ అధికారులు సోమవారం ఉదయం నిలిపివేశారు. గత మూడు రోజులుగా వరద నీరు వచ్చి చేరడంతో నీటివిడుదల కొనసాగింది. అయితే ప్రాజెక్టు ఎగువ ప్రాంతాల నుంచి ఇన్‌ఫ్లో 50 క్యూసెక్కుల నీరుప్రాజెక్టుకు చేరుతున్నట్లు ఇరిగేషన్ అధికారులు తెలుపుతున్నారు. ప్రస్తుతం గాజలదిన్నె ప్రాజెక్టు లో నీటి మట్టం పూర్తి స్థాయిలో ఉన్నట్లు ఇరిగేషన్ అధికారులు తెలిపారు. బుధవారం సాయంత్రకు నీటి మట్టం 376.52 మీటర్లు(3.76) టీఎంసీలు ఉంది. దీంతో జీడీపీ నిండు కుండ లా మారింది. జీడీపీ పూర్తిస్థాయి నీటి మట్టం 377 మీటర్లు అయితే ప్రస్తుతం కేవలం 0.48 మీటర్ల మాత్రమే తక్కువ ఉన్నట్లు అధికారులు తెలిపారు. ప్రాజెక్టులో నీరు సామర్థ్యానికి తగ్గట్టుగా పూర్తిగా ఉందని ఇప్పటి నుంచి ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే నీటిని ఎప్పటి కప్పుడు దిగువకు విడుదల చేస్తామని అధికారులు తెలిపారు. రబీ సీజన్లో జీడీపీ ఆయకట్టు రైతులుకు నీటి ఇబ్బంది లేకుండా ఉంటుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు. అయితే మొంథా తుఫాన్ ముంచుకొసు న్నందున ముందుజాగ్రత్తలో బాగంగా 4 టీఎంసీ లకంటే తక్కువగా నీటిని నిలువ చేశారు. తుఫాన్ ద్వార వచ్చే నీటని బట్టి నీటి విడుదల ఉంటుందని అధికారులు తెలుపుతున్నారు.

